

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## టిఎస్‌యూటిఎఫ్ 6వ జిల్లా మహాసభలను విజయవంతం చేద్దాం

**షాద్‌నగర్, డిసెంబరు 8 ప్రభాతవార్త :** షాద్‌నగర్ పట్టణంలో ఈనెల 13, 14వ తేదీల్లో నిర్వహించనున్న టీఎస్‌యూటీఎఫ్ రంగారెడ్డి జిల్లా 6వ మహాసభలను విజయవంతం చేయడానికి చేపట్టాల్సిన ప్రణాళిక రచన కోసం ఆదివారం పట్టణంలో సమావేశం ఏర్పాటు చేసినట్లు టీఎస్‌యూటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోపాల్ నాయక్, వెంకటప్ప ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 13న బహిరంగ సభ ఉంటుందని, 14వ తేదీన ప్రతినిధుల సభ ఉంటుందని తెలిపారు. మొదటి రోజు బహిరంగ సభలో ప్రభుత్వ విద్యారంగంలో పూర్వ ప్రాథమిక పాఠశాల, ప్రాథమిక మాధ్యమిక, సెంటరీ విద్య ఎలా ఉండాలి, ఉన్నత విద్య ఎలా ఉండాలనే నిర్దిష్ట విధానాలపై చర్చ జరుగుతుందని, ఈ అంశాలపై జరిగే చర్చల సారాంశాన్ని ప్రభుత్వానికి సమర్పించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ రంగారెడ్డి జిల్లా కోశాధికారి జగన్నాథ్ శర్మ, ఆహ్వాన సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.కృష్ణయ్య, కె.వెంకటయ్య, కోశాధికారి ఎన్.నర్సిములు, డివిజన్ నాయకులు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రీమియర్ లీగ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

**జిల్లెడు చౌదరిగూడ, డిసెంబర్ 8,ప్రభాతవార్త:** జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో ఆదివారం ప్రమియర్‌లీగ్‌ను షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్రీడాకా రులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. క్రీడీకారుల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుతం ఎంతో కృషి చేస్తుందని అన్నారు. ఇందులో భాగంగానే నూతన స్టేడియం ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి క్రీడాకారులు అత్యధికంగా ఉండాలని ఆయన ఆంకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పీఏసిఎస్ చైర్మన్ దామోదర్‌రెడ్డి, బిసి సెల్ తాలూక అధ్యక్షుడు అధుక్షుడు చంద్రశేఖర్, ఎజాజ్ ఆలీ, చంద్రబాబుగౌడ్, బాలరాజు, సలీమ్, పాపయ్య, గోపాల్, శివ, గోపాల్‌రెడ్డి, పాల్గొన్నారు.

# ఆడంబరాలపై ఉన్న ధ్యాస అభివృద్ధిపై లేదు

**షాద్‌నగర్ మున్సిపల్ వ్యవహార తీరు ఇంతేనా..?**
**వర్షానికి తల్లడిల్లుతున్న గోల్డెన్ పార్క్**
**వర్షాలు పడ్డ సమయంలో ఉత్తుత్తి హామీలే..**

**షాద్‌నగర్, డిసెంబరు 8 ప్రభాతవార్త :** షాద్‌నగర్ నగర్ నడిబొడ్డులో ఉన్న గోల్డెన్ పార్క్ చిన్నపాటి వర్షానికే ఇండ్లు నీట మునుగుతున్నాయి. ఎల్లప్పుడు ఆడంబరాల ధ్యాసతో ఖజానా ఖాళీ చేసే తత్వం విడనాడాలని ప్రజలు, బాధితులు ప్రశ్నిస్తున్నారు. వర్షాలు వస్తే చెరువులను తలపించే గోల్డెన్ పార్క్ వ్యవహారంపై పాలకవర్గం మున్సిపల్ కమిషనర్ ఎవరు స్పందించకపోవడం దౌర్భాగ్యం అని గోల్డెన్ పార్కుకు చెందిన స్థానికులు చించోడ్ సురేష్ తదితరులు వాపోతున్నారు. ఈ వ్యవహారంపై పదో వార్డు మహిళా కౌన్సిలర్ శ్రావణి పలు సందర్భాల్లో మున్సిపాలిటీ దృష్టికి తీసుకువచ్చినా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోకపోవడం పట్ల గోల్డెన్ పార్క్ ఈ వర్షాల సమయంలో మళ్లీ ఒకసారి నీట మునిగింది. ఇండ్లు, వాహనాలు సగానికి మునిగాయి. పన్నులు వసూలు చేయడం, ఆడంబరాలు సృష్టించడం మానేసి అభివృద్ధి పనులు చేపట్టాలని, సదుపాయాలు కల్పించాలని గోల్డెన్ పార్కు వాసులు డిమాండ్ చేస్తున్నారు. కోట్లాది రూపాయలు పన్నుల రూపంలో వసూలు చేస్తూ మరి మౌళిక సదుపాయాలు కల్పించడంలో ఏం మాయరోగం అంటూ స్థానికులు శాపనార్థాలు పెడుతున్నారు. స్థానిక గోల్డెన్ పార్క్‌లో చిన్నపాటి వర్షానికి వర్షం నీరు వెళ్లే మార్గం సరిగ్గా లేక గోల్డెన్ పార్కులో ఇలా ఇళ్ల మధ్య పెద్ద కుంటలా మారి నీరు నిలిచింది. ఇళ్లలో ఉన్నవారు ఈ నీళ్లలో బయటకు రాలేని ఇబ్బందికర పరిస్థితిలో ఉన్నారు. గతంలో 10వ వార్డు కౌన్సిలర్ శ్రావణి పలు సందర్భాల్లో మున్సిపాలిటీ అధికారులకు చెప్పినా, కౌన్సిల్ సమావేశంలో దరఖాస్తులు చేసినా అటుపాలక వర్గం గానీ ఇటు అధికారులు గానీ పట్టించుకున్న పాపానపోలేదు. ఎప్పుడో ఆజంఅలీఖాన్ నిర్మించిన చిన్న పాటి కల్వర్టు మాత్రం ఇదే ప్రస్తుతం ఇక్కడ గతి అయ్యింది. అదేవిధంగా కాలువ మాత్రం సీఎస్‌కే నిర్వాహకులు కట్టారు. మున్సిపాలిటీ మాత్రం ఏనాడు పట్టించుకోలేదు. అసలు పాలకులకు పట్టణంలో ఎక్కడెక్కడ ఏ మౌళిక అవసరాలు ఉన్నాయో తెలుసో తెలియదో కూడా అర్థం కావడం లేదు. సమస్య వచ్చినపుడు వచ్చి చూసి వెళ్లడం ఆ తర్వాత నాన్చడం ఇది రివాజుగా మారింది. నిర్లక్ష్యం నీడలో మున్సిపాలిటీ ఎందుకు ఉందో అర్థం కాని పరిస్థితి. నిధులు ఉన్నా ఎందుకు ఆలస్యం చేస్తున్నారో అర్థం కావడం లేదని అక్కడ నివసిస్తున్న పలువురు స్థానికులు వాపోయారు. 35 లక్షలు పెట్టి భారీ జాతాయ జెండాను ఏర్పాటు చేయబోతున్నామని, ఇది ఎంతో గర్వకారణమని చెప్పుకుంటున్న మున్సిపాలిటీ పాలకులు ఒకసారి తాము చేస్తున్న అభివృద్ధి ఏమిటో ఈ వర్షం నీళ్లకు సతమతమవుతున్న గోల్డెన్ పార్కు అభివృద్ధిని ప్రపంచానికి చూపించాలని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అదేవిధంగా గతంలో పలుమార్లు ఈ విషయాన్ని మున్సిపాలిటీ దృష్టికి తీసుకొచ్చామని మైనార్టీ నేత జమృద్ ఖాన్ కూడా తెలిపారు.

**కల్వర్టు కోసం చర్యలు తీసుకుంటామన్న మున్సిపల్ కమిషనర్ చీమ వెంకన్న ఎక్కడ..?**

గోల్డెన్ పార్కు వద్ద పరిస్థితిని గత జులై 8న స్థానిక మున్సిపల్ కమిషనర్ చీమ వెంకన్న అప్పట్లో పరిశీలించారు. మున్సిపాలిటీకి స్థానికులు సమాచారం అందజేయడంతో ఆయన సంఘటనా స్థలానికి ఆనాడు వచ్చారు. వర్షం నీరు ఎగువ ప్రాంతాల నుండి దిగువ ప్రాంతానికి వస్తున్న సందర్భంగా ఈ నీరు బొబ్బిలి చెరువులోకి వెళ్తుందని వివరించారు బాగానే ఉందిగానీ, అదేవిధంగా నాటి రాజు ఆజంఅలీఖాన్ ఈ కల్వర్టు నిర్మించారని, అంతే తప్ప ఈనాటి పాలకులు కొత్త కల్వర్టు నిర్మించలేదుని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. డ్రైనేజీ కూడా సీఎస్‌కే నిర్వాహకులు ఏర్పాటు చేశారని ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ దృష్టికి, మీడియా దృష్టికి స్థానికులు తెచ్చారు. వర్షం నీరు నిలవడంతో వారు రోజుల పాటు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని, ఒకవైపు దోమలు, మరోవైపు పాములు ఇళ్లలోకి వస్తున్నాయని ఈ సమస్య నుండి తమను ఆదుకోవాలని స్థానికులు సూచించారు. దీనిపై స్పందించిన కమిషనర్ వెంకన్న అప్పట్లో ఏఈ రాయుడిని పిలిచి అక్కడే జనాల ముందు ఏదో చేస్తామని కమిషనర్ హామీ ఇచ్చి వెళ్లిపోయారని చెబుతున్నారు. ఇక్కడ కల్వర్టు ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని కిందిస్థాయి సిబ్బందికి సూచించారు. కానీ ఇప్పటి వరకు అతీగతీ లేదని మరోసారి మున్సిపాలిటీ పాలకవర్గాన్ని ప్రశ్నిస్తున్నారు. అంతేకాదు మున్సిపల్ చైర్మన్ నరేందర్ సైతం ఈ సమస్యను పరిశీలించి వెళ్లారని కానీ నేటికీ ఈ సమస్య పరిష్కారానికి నోచుకోలేదని స్థానికులు వాపోతున్నారు.



వర్షాలకు నీట మునిగిన ఇల్లు



సెల్‌టవర్ ఎక్కిన ఆంజనేయులు

## సెల్‌టవర్ ఎక్కి వ్యక్తి హల్‌చల్

**భార్య కాపురానికి రావడం లేదని ఆత్మహత్యాయత్నం**
**పోలీసులు నచ్చచెప్పి అదుపులోకి తీసుకున్న ఘటన**

**తాండూరు, డిసెంబరు 8, ప్రభాతవార్త :** భార్య కాపురానికి రావడం లేదంటూ ఓ యువకుడు సెల్‌టవర్ ఎక్కి హల్‌చల్ చేశాడు. ఈ సంఘటన తాండూరు మున్సిపల్ పరిధిలోని పాతతాండూరులో కలకలం రేపింది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని యువకునికి నచ్చచెప్పి కిందికి దింపి అదుపులోకి తీసుకున్నారు. ఇందుకు సంబందించి బాదితుడు తెలిపిన వివరాలు.. తాండూరు నియోజకవర్గం బషీరాబాద్ మండలం దామర్‌చెడ్ గ్రామానికి చెందిన ఆంజనేయులు ఆటో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. గత కొన్నేళ్లక్రితం గొటికకలాన్‌కు చెందిన లక్ష్మి అనే మహిళలతో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కుమారులు, ఓ కూతురు ఉన్నారు. ఇద్దరి మధ్య గొడవ జరిగి మనస్పర్థలు రావడంతో మూడు రోజుల క్రితం భార్య ఇంటి నుండి పుట్టింటికి వెళ్లింది. కాపురానికి రమ్మని పిలిచినా రాలేదు. ఇద్దరి మధ్య గొడవ జరగడంతో పంచాయితీ పోలీస్టేషన్‌కు వరకు వెళ్లింది. దీంతో ఆదివారం మధ్యాహ్నం ఆంజనేయులు గుర్తుతెలియని పురుగుల మందు సేవించి తాండూరు మున్సిపల్ పరిధిలోని పాతతాండూరు సమీపంలో ఉన్న సెల్‌ఫోన్ టవర్ ఎక్కాడు. గమనించిన స్థానికులు పట్టణ పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికిచేరుకొని అంజితో మాట్లాడి నచ్చచెప్పి కిందికి దింపారు. అప్పటికే పురుగుల మందు సేవించినట్లు తెలపడంతో స్థానిక జిల్లా ఆసుపత్రికి తీసుకువెళ్లి చికిత్స అందించారు. అనంతరం అదుపులోకి తీసుకొని పోలీస్టేషన్‌కు తీసుకువెళ్లారు.



మేడ్చల్‌లో లబ్దిదారులకు కళ్యాణలక్ష్మీ చెక్కులను పంపిణీ చేస్తున్న ప్రభుత్వ ఛీప్ విప్ మహేందర్‌రెడ్డి

## సంవత్సర కాలంలో తెలంగాణ అభివృద్ధిలో ముందుకు : ప్రభుత్వ ఛీప్ విప్

**మేడ్చల్, డిసెంబర్ 8. ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన సంవత్సర కాలంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతున్నదని ప్రభుత్వ ఛీప్ విప్ మహేందర్‌రెడ్డి అన్నారు. ప్రజా పాలన ఉత్సవాల్లో భాగంగా చేపడుతున్న కార్యక్రమంలో ఆదివారం మేడ్చల్ పట్టణంలోని ఓం శివసాయి ఫంక్షన్ హాలులో అదివారం మేడ్చల్, శామీర్‌పేట ఉమ్మడి మండలంలోని లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ, షాదీముభారక్ చెక్కులను ఎమ్మెల్యే మల్లారెడ్డితో కలిసి మహేందర్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేసి సంవత్సర కాలంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నారని తెలిపారు. సంక్షేమంతో పాటు అభివృద్దిలో సంవత్సర కాలంగా తెలంగాణ అన్ని రంగాల్లో దూసుకుపోతు న్నదని తెలిపారు. ఆర్టీసీలో మహిళలు ఉచితంగా ప్రయాణిస్తున్నారని, రూ. 500 లకే గ్యాస్, 200 యూనిట్ల వరకు ఉచిత కరంట్ పొందుతున్నారని చెప్పారు. తెలంగాణలో అమలు జరుగుతున్న పథకాలను చూసి ఇతర రాష్ట్రాల వారు అచరిస్తున్నారని పేర్కొన్నారు. మేడ్చల్ నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు ఎన్ని చేసినా తక్కువనేనని, ప్రజలు అడిగినా అడుక కున్నా అభివృద్ధి పనులు చేపట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి ఎల్లవేళలా తమ వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్, దీపిక నర్సింహరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహ్లు యాదవ్, మాజీ జడ్పిటీసీ శైలజ హరినాథ్, తహసీల్దార్ శైలజ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రమణారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు దేవ, కౌడె మహేష్, హరికృష్ణ, ఉమా నాగరాజు, మార్కెట్ కమిటి డైరెక్టర్ రాజు, నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే శంకర్‌ను దూషించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి : పెంటయ్య ముదిరాజ్

**కేశంపేట నవంబర్ 8 ప్రభాతవార్త** ఒక బీసీ నాయకుడు ఎమ్మెల్యేగా ఎదిగినందుకు జీర్ణించుకోలేక కావాలని ఉద్దేశపూర్వకంగా ఎమ్మెల్యే పి ఏ కు ఫోన్ చేసి హెచ్చరించిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని కేశంపేట ఓబిసిల్ మండల అధ్యక్షుడు రావుల పెంటయ్య ముదిరాజ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ గత పదేళ్ళు రాష్ట్రాన్ని దోచుకుని దాచుకొని ఇబ్బందుల పాలు చేసిన కేసీఆర్ కుటుంబాన్ని షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్ విమర్శించారే తప్ప వెలమ సమాజాన్ని కదని,అసలు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడిన మాటలను ముందు వెనక కత్తిరించి కావాలనే కుట్ర కోణంలో వైరల్ చేశారని, ఎమ్మెల్యే పిఎ కు కాల్ చేసి ఒక శాసనసభ్యుడిగా వున్న శంకర్ ను అసభ్య పదజాలంతో దూషించారని, వాటిని సోషల్ మీడియాలో వైరల్ చేశారు.కానీ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తన గొప్ప మనసుతో శనివారం మీడియా సమావేశం నిర్వహించి తాను మాట్లాడిన మాటలు వెలమ సమాజాన్ని బాధపెట్టినట్లు ఉంటే ఆ మాటలు వెనక్కి తీసుకుంటున్న అని హుందాగా చెప్పారు,పదేపదే కావాలని ఎమ్మెల్యే పై ఆసభ్య పదజాలాన్ని దూషించిన మాటలను సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పెంటయ్య ముదిరాజ్ డిమాండ్ చేశారు.

## నేడు ఘట్‌కేసర్ పట్టణ బంద్‌కు జెఎసి పిలుపు

**దుకాణాలు, పాఠశాలలు మూసివేత**

**ఘట్‌కేసర్, డిసెంబర్ 8, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో నిర్మిస్తున్న వంతెన పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన రిలేనిరాహారదీక్షకు మద్దతుగా సోమవారం బంద్ పాటించాలని జేఏసీ కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. ఘట్‌కేసర్‌లో ఆదివారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినా గత 15 సంవత్సరాలుగా ఆర్‌ఓబీ పూర్తి చేయడంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. వంతెన కోసం అనేక సార్లు, ఆందోళనలు, ధర్నాలు నిర్వహించామని పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి చేసి వంతెనను అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తూ గత 8 రోజులుగా అన్ని వర్గాల ప్రజలు రిలేనిరాహారదీక్షలు చేస్తున్నారని తెలిపారు. దీనికి మద్దతుగా సర్కార్‌పై ఒత్తిడి తెచ్చే ందుకు ఘట్‌కేసర్ పట్టణంలోని వ్యాపార కేంద్రాలు, పాఠశాలలు బంద్ చేయాలని పిలుపు నిచ్చారని వ్యాపారస్తులు, పాఠశాలల యాజమాన్యాలు సహకరించి మూసి ఉంచాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి

**ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి**



ఖానాపూర్‌లో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**పెద్దేముల్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** ప్రజాసంక్షేమంతో పాటు గ్రామాల అభివృద్దే కాంగ్రెస్ ప్రధాన లక్ష్యమని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. ప్రజాపాలన విజయోత్సవ భాగంలో ఆదివారం పెద్దేముల్ మండలంలోని కందనెల్లి, ఖానాపూర్, రుక్మాపూర్, రెగొండి, కొండాపూర్, మదనంతాపూర్, మన్‌సాన్‌పల్లి, మారెపల్లితాండా, దుగ్గాపూర్, మంబాపూర్, జనగాం, మారెపల్లిలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంఖుస్థాపనలు,ప్రారంభోత్సవాలు చేశారు. కందనెల్లి సమీపంలో నిర్మిస్తున్న విద్యుత్ సబ్‌స్టేషన్ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వ హయంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని గుర్తుచేశారు. ఎన్నికలలో ఇచ్చినమాట ప్రకారం రుణమాఫి, ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ. 500 గ్యాస్ సిలెండర్ తదితర వాటిని ఇవ్వడం జరిగిందని గుర్తుచేశారు. ఇందిరమ్మ కమిటీల ద్వారా అర్హులైన ప్రతిఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి ధారాసింగ్, కోటపల్లి మార్కెట్ కమిటి చైర్మెన్ అంజయ్య, వైస్ చైర్మెన్ ఎస్.నారాయన్‌రెడ్డి,మాజీ వైస్ యంపిపి మధులత, జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు శోభారాణి, మండల పార్టీ ప్రెసిడెంట్ కొండపురం గోపాల్, ఏ బ్లాక్ అధ్యక్షులు లొంక నర్సిములు,సీనియర్ నాయకులు జితేందర్‌రెడ్డి,ఉప్పరి మల్లేశం,లక్ష్మన్ నాయక్, జనగాం విజయకుమార్,బుల్ల పెంటప్ప, డివై నర్సిములు, మాజీ సర్పంచ్ మోహన్‌రెడ్డి, యువనాయకులు రుద్రారం మహిపాల్‌రెడ్డి, సాయిని శ్రీనివాస్‌రెడ్డి, మైపూస్, హర్షవర్ధన్‌రెడ్డి కోటపల్లి బందెన్న, విఠల్‌గౌడ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# విఆర్‌ఏ వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలి



స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ వినతిపత్రం ఇస్తున్న వీఆర్‌ఏ జేఏసీ నాయకులు

**వికారాబాద్,డిసెంబర్ 8, ప్రభాతవార్త:** వీఆర్‌ఏ వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను వీఆర్‌ఏ జెఏసి జిల్లా నాయకులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. గత ప్రభుత్వం విఆర్‌ఎ వ్యవస్థను ఇతర శాఖలలో విలీనం చేసిందని చెప్పారు. జీవో నెం. 81 ప్రకారం 61 సంవత్సరాలు పైబడిన వీఆర్‌ఏల వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. 2020 సెప్టెంబర్ 9న గత ప్రభుత్వం అసెంబ్లీలో వీఆర్‌ఏలకు పే స్కేల్, వారసులకు ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించి ఆ హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. 80 రోజులు వీఆర్‌ఏలు ధర్నా చేయగా వీఆర్‌ఏల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి జీవో నెం.81,85 ు విడుదల చేసిందన్నారు. ఈ జీవో ప్రకారం విఆర్‌ఎ లు గా విధులు నిర్వహిస్తున్న వారిని ఇతర శాఖలకు బదిలీ చేసిందని, కానీ వయసు పైబడిన వీఆర్‌ఏల వారసులకు ఉద్యోగాలు కల్పించలేదన్నారు. దీనితో పాటుగా పని చేయిస్తూ 16 నెలలుగా ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వీఆర్‌ఏ ల వారసులకు ఉద్యోగాల ఉత్తర్వులు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. వీఆర్‌ఏ వ్యవస్థను బలోపేతం చేసేందుకు తాము ఎప్పుడూ ముందుంటామని వినతి పత్రంలో పేర్కొన్నారు.దీంతో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సా నుకూలంగా స్పందిస్తూ...సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. స్పీకర్ ను కలిసిన వారిలో విఆర్‌ఎ జెఏసి అధ్యక్షులు పూజారి శ్రీకాంత్, జిల్లా కార్యదర్శి సంగమేశ్వర్ తదితరులు ఉన్నారు.

## వంగూరి వాచకానికి దక్కిన గౌరవం

**ఆర్‌ఐడిరత్న అవార్డు**

**షాద్‌నగర్, డిసెంబరు 8 (ప్రభాతవార్త) :** కొల్లాపురంలోని రాణి ఇందిరా దేవి జూనియర్ కళాశాల (ఆర్ఐడి) స్వర్ణోత్సవ సంబరాలు బ్రహ్మాండంగా జరిగాయి. ఆ కార్యక్రమాలలో దేశ విదేశాలలో ఉంటున్న రాణి ఇందిరా దేవి జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థులు మూడు తరాలకు చెందిన వారు దాదాపు రెండు వేల మంది హాజరయ్యారు. 200 మంది గురువులను సన్మానించారు. బిట్స్ పిలానీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రామ్ గోపాల్ రావు, హార్వర్డ్ యూనివర్సిటీ ప్రొఫెసర్ జయరాం రెడ్డి, మై హోమ్ గ్రూప్ అధినేత జూపల్లి రామేశ్వర రావు, రాష్ట్ర టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ దయాసాగర్ రావు, సినీ నటుడు విజయ్ దేవరకొండ వంటి వారితో పాటు అనేక మంది వివిధ రంగాల్లో ప్రసిద్ధి చెందిన వారు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఒక వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేసి వివిధ రకాల సమాచారాన్ని ఉంచడం జరిగింది. అందులో షాద్‌నగర్‌లో ఉంటూ గతంలో కొల్లాపురం రాణి ఇందిరా దేవి కాలేజీలో ఇంటర్ చదివిన వంగూరి గంగిరెడ్డి ప్రతి రోజు వంగూరి వాచకం అనే కవితాత్మక సందేశాలను పోస్టు చేసేవారు. అయితే ఆ సందేశాలను చూసి ఎందరో ఇష్టంతో ప్రతిరోజు చదువుతూ తమ మిత్రులతో వాటి గురించి చర్చిస్తూ ఉండేవారు. హైదరాబాద్‌లో ఐడి స్వరోత్సవాల సక్సెస్ మీట్ జరిగింది. అందులో తమ కార్యక్రమం విజయవంతం కావడానికి తోడ్పడిన వారికి ఆరైడి రత్న అవార్డుతో సత్కరించారు. మూడు నెలలుగా అందరి నాలుకలలో నానినటువంటి వంగూరు వాచకం ఆరైడి రత్న అవార్డు పొందడంతో వంగూరి గంగిరెడ్డిని ఆరైడి పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది. సంఘం అధ్యక్షులు సాయి ప్రసాద్ రావు, కార్యదర్శి మదన్ మోహన్ రావు, తదితరులు మెమొంటో, శాలువాతో వంగూరి గంగిరెడ్డిని సన్మానించారు. భాస్కర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, అశోక్ కుమార్, చంద్రశేఖర్, విజయ, గోపాల్, తదితరులు వంగూరి గంగిరెడ్డిని అభినందించారు. గత నెల 27, 28, 29 తేదీల్లో ఈ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు.





వంగూరి గంగిరెడ్డికి ఆరైడిరత్న అవార్డును అందజేస్తున్న దృశ్యం

# ఎమ్మెల్యేను దూషించడం సరికాదు

**బర్క కృష్ణ, పసుపుల ప్రశాంత్**



సమావేశంలో మాట్లాడతున్న బీసీ సేన నాయకులు

**షాద్‌నగర్, డిసెంబరు 8 ప్రభాతవార్త :** మంచికి మారుపేరైన బీసీల బిడ్డలను తిడితే ఉరికించి కొడతామని జాగ్రత్తగా ఉండాలని బీసీ సేన ఆగ్రహం వ్యక్తం చేసింది. బీసీ సేన ఆధ్వర్యంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌పై వెలమలు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బీసీసేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల ప్రశాంత్‌లు మాట్లాడుతూ షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తిట్టాడేమో గానీ తరిమికొట్టే రోజే వస్తది గుర్తు పెట్టుకోండి, రజాకర్లను తరిమికొట్టిన గడ్డ తెలంగాణ, రాష్ట్రం ఏర్పాటు కోసం 1200 మంది ప్రాణత్యాగం చేసిన గడ్డ ఇది. మీరు రాష్ట్రంలో పదేళ్ల పాటు ఎంత అరాచకం చేశారో తెలిసి ఆవేశంలో మాట్లాడిన మాటలని ఈ రోజు కాంట్రవర్సీ చేస్తారా..? మేము వీర్లపల్లి శంకర్ మాటలను సమర్థించడం లేదు కానీ ఆయనతో 24 గంటల్లో క్షమాపణ చెప్పించడాన్ని ఖండిస్తున్నాం ఎందుకంటే తెలంగాణ రాకముందు వచ్చిన తర్వాత పదేళ్లలో బహిరంగ సభలలో, ప్రెస్ మీట్‌లలో మీరు ఎన్ని బూతులు మాట్లాడినారో అందరు చూశారు. అప్పుడు మనోభావాలు దెబ్బ తినలేదా.? కుల వృత్తులను మర్చిపోయి మంచి కంప్యూటర్లు పట్టే రోజులు వచ్చిన తర్వాత గొర్లు, బర్లు, చేపలు, ఇస్త్రీ పెట్టెలు, ఈత చెట్లు ఇచ్చి మా మనోభావాలు దెబ్బతినలేదా.? పోలీసులను హరీష్ రావు, కేటీఆర్ బూతులు తిడితే మనోభావాలు దెబ్బతినలేదా, కేసీఆర్ కుటుంబం తెలంగాణ రాష్ట్ర ప్రజలకు వాళ్లు చేసిన అన్యాయానికి కాళ్లు మొక్కి క్షమాపణ చెప్పినా తక్కువే అని అన్నారు. మా బీసీ ఎమ్మెల్యే శంకరన్న దుర్భాషలాడిన వాడితో వెంటనే క్షమాపణ చెప్పించాలి వాడిపై క్రిమినల్ కేసు నమోదు చెయ్యాలి. లేని యెడల బీసీసేన ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన చేపడతాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సేన అసెంబ్లీ అధ్యక్షుడు నరేష్, ఫరూఖ్‌నగర్ మండల అధ్యక్షుడు కుమ్మరి మల్లేష్, నందిగామ మండల అధ్యక్షుడు కుమ్మరి కృష్ణ, బీసీ నాయకులు లక్ష్మణ్, సత్యం, శేఖరప్ప, రాజేందర్, బుడ్డ నర్సింహ్మా, అశోక్ గౌడ్, రాజమోని రాజు, లింగం యాదవ్, అభిలాష్ రెడ్డి, పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు బెదిరింపులు సరికావు

**షాద్‌నగర్, డిసెంబరు 8 (ప్రభాతవార్త) :** బడుగు బలహీన వర్గాలకు చెందిన షాద్‌నగర్ రజక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు బెదిరింపులు సరికావని, ఏదైనా ప్రజాస్వామ్య బద్ధంగా స్పందించాలని ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు, బెదిరింపులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ రజక సామాజిక వర్గానికి చెందిన సీనియర్ జర్నలిస్టులు తెలిపారు. షాద్‌నగర్ నియోజకవర్గానికి చెందిన సీనియర్ రజక సామాజిక జర్నలిస్టులు సత్యనారాయణ, శ్రీశైలం, ధన్నారం రమేష్, తొలిమామిడి శివకుమార్, శ్రీనివాస్, శ్రీనయ్య, రమేష్ ఆర్కే పలువురు ఆదివారం మీడియాకు ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు పేర్కొంటూ ప్రజాస్వామ్యంలో ఒక శాసనసభ్యుడికి బెదిరింపులు రావడం చూస్తుంటే దీని వెనక పెద్ద కుట్ర దాగి ఉందని వారు అనుమానాలు వ్యక్తం చేశారు. వెలమలపై ఎమ్మెల్యే అనుచిత వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలపై ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మీడియా సమావేశం ఏర్పాటు చేసి స్పష్టత ఇచ్చారని, తన మాటలు వెలమ సమాజానికి బాధ కలిగించి ఉంటే ఉపసంహరించుకుంటున్నానని స్పష్టం చేశారన్నారు. తను చేసిన వ్యాఖ్యలు వెలమ సమాజానికి సంబంధించినవి కావని స్పష్టంగా చెప్పారని, అయినప్పటికీ పత్రికల్లో దుర్భాషలాడుతూ కొందరు వార్తలు రాయడం అదేవిధంగా కొంతమంది సోషల్ మీడియాలో పైశాచిక ఆనందం పొందుతూ రజక ఎమ్మెల్యేపై రాజకీయ కక్షపూరితంగా మెసేజులు పెట్టడం, ఎమ్మెల్యే పీఏకు ఫోన్ చేసి అంతు చూస్తానని బెదిరించడం లాంటి చర్యలు సమంజసం కాదని వారు పేర్కొన్నారు. ఎమ్మెల్యేను బెదిరించిన వారిపట్ల పోలీసులు చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న వారిపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని రజక సామాజిక వర్గం తరుపున వారు డిమాండ్ చేశారు.



మంత్రి కొండ సురేఖకు పుష్పగుచ్చం అందజేస్తున్న విజయరంగ

## మంత్రి కొండా సురేఖకు సత్కారం

**ఎల్.బి.నగర్, డిసెంబరు 8 ప్రభాతవార్త:** రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్కరించారు. చైతన్యపురి డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాజీ వార్డు సభ్యుడు డాక్టర్ బి.విజయరంగా ఆధ్వర్యంలో మంత్రిగా ఏడాది పూర్తిచేసుకున్న సందర్భంగా ఆదివారం మంత్రి కొండ సురేఖను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛని అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మహిళా మంత్రిగా సంవత్సర కాలంలో అనేక విజయవంత మైన అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక బలోపేతానికి కృషి : ఆది శ్రీనివాస్




శైలజప్రదీప్‌పటేల్‌కు నియామకపత్రం అందజేస్తున్న పురుషోత్తంరావు

**ఎల్.బి.నగర్, డిసెంబరు 8 ప్రభాతవార్త:** మహిళలు అన్ని రంగాలలో అభ్యున్నతి సాధించాలని, మహిళ ఆర్థికాభివృద్ధితోనే అభివృద్ధి జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం మున్నూరుకాపు మహిళ పరస్పర సహాయ వినియోగదారుల సహకార సొసైటీ లిమిటెడ్ డైరెక్టర్‌గా ఎల్బీనగర్ నియోజకవర్గం కొత్తపేట న్యూమారుతి నగర్‌కు చెందిన అల్వారి శైలజప్రదీప్‌పటేల్ నియామకం అయ్యారు. ఈ సందర్భంగా జరిగిన ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో శైలజప్రదీప్‌పటేల్‌కు మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సర్దార్ పుట్టం పురుషోత్తంరావు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళలు సమన్వయంతో పని చేస్తూ ఆర్థిక బలోపేతానికి కృషి చేస్తే వారికి తిరుగే ఉండదన్నారు. మహిళా సంక్షేమం, అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషిచేస్తున్న అన్నారు. కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నాయకులు ఆకుల లలిత, గాలి అనిల్‌కుమార్, శ్రీరామ్‌శెట్టి అన్నపూర్ణ, దూడి ప్రవీణ్‌కుమార్, విష్ణు, జగత్, రఘు పాల్గొన్నారు.

## ఘనంగా సురమాంబ సమేత కంఠమహేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠ



పూజలో పాల్గొన్న గౌడ కులస్తులు

**ఎల్.బి.నగర్, డిసెంబరు 8 ప్రభాతవార్త:** కొత్తపేట డివిజన్ సత్యనగర్ కాలనీలో శ్రీశ్రీసురమాంబ సమేత కంఠమహేశ్వరస్వామివార్ల విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తెల్లవారుజామున ఐదున్నర గంటలకు గవ్యాంత పూజలు, మార్జనలు, గర్తన్యాసం, పీఠం న్యాసం, దాతున్యాసం పూజల అనంతరం యంత్రస్థాపన, బింబస్థాపన, మూలమంత్ర హోమాలు, ప్రాణప్రతిష్ఠ, గర్భగుడి చుట్టూ దక్షిణామూర్తి, విష్ణు, బ్రహ్మ రాతి విగ్రహాల స్థాపన వేద బ్రాహ్మణుల మంత్రోచ్చారణ మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నప్రసాదాన్ని అంద జేశారు. కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయకుడి పవన్‌కుమార్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు లింగాల నాగేశ్వరరావు, లింగాల రాహుల్‌గౌడ్, వజీర్ ప్రకాష్‌గౌడ్, పాల్గొన్నారు.

## న్యూ మాస్టర్ మైండ్స్‌లో హైదరాబాద్ కామర్స్ ఫెస్ట్



జ్యోతి ప్రజ్వలన చేసి ఫెస్ట్‌ను ప్రారంభిస్తున్న సిఇఓ హోలీధర్‌రెడ్డి

**సరూర్‌నగర్, డిసెంబరు 8 ప్రభాతవార్త:** నగర శివార్లలోని బడంగ్‌పేట్ న్యూ మాస్టర్ మైండ్స్ జూనియర్ కళాశాలలో హైదరాబాద్ కామర్స్ ఫెస్ట్ -2024 జరిగింది. కళాశాల సెక్రటరీ రమావత్ పాండు అధ్యక్షతన జరిగిన ఈ ప్రతిష్ఠాత్మక ఫెస్ట్‌కు ముఖ్య అతిథిగా హాజరైన స్పూర్తి గ్రూప్ ఇన్‌స్టిట్యూషన్స్ సిఇఓ హోలీధర్‌రెడ్డి కాలేజీ ఛైర్మన్ జగన్‌మోహన్‌రావు, డైరెక్టర్లు ఎన్.నాగేంద్ర, లగడపాటి తదితరులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విజయవంతగా జరిగిన ఈ ఫెస్ట్‌లో కాలేజీ విద్యార్థులు ప్రదర్శించిన అంశాలు ఆకట్టుకున్నాయి. అదే విధంగా భారతదేశంలో జరిగిన పేరొందిన హర్షద్ మెహతా, కేతన్ పరేఖ్‌లు చేసిన స్టాక్ మార్కెట్ ఆర్థిక కుంభకోణాలు, సత్యం కంప్యూటర్స్ స్కామ్, పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఫ్రాడ్, అనిల్ అంబానీ ఐపిసిఎల్ స్కామ్, గ్లోబల్ ట్రస్ట్ బ్యాంకు రమేష్ గెల్లి స్కామ్ తదితర ఆర్థిక కుంభకోణాలను ఈ ఫెస్ట్‌లో వివరించారు. కాగా ముఖ్య అతిథి హోలీధర్‌రెడ్డి మాట్లాడుతూ నేటి కాలంలో కుంభకోణాలు, ఆర్థిక అవకతవకలపై అందరికీ అవగాహన ఉండాల్సిన అవసరం ఉందని అన్నారు. అదే విధంగా ఆన్‌లైన్ మోసాలు, ఆర్థిక కుంభకోణాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్లు శ్రీనివాస్‌రెడ్డి, నవనీత, కామర్స్ డిపార్ట్‌మెంట్ హెడ్ శ్రీధర్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు, సందర్శకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు

**చిక్కడపల్లి డిసెంబరు 8 (ప్రభాతవార్త):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విద్య సంస్థల ప్రాంగణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ విష్ణుప్రియ డైరెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అయినటువంటి బాబా సాహెబ్ అంబేద్కర్ ఈ దేశంలో అణగారిన వర్గాల హక్కుల కోసం కృషి చేశారని అన్నారు. భారతదేశ స్వతంత్రం అనంతరం పార్లమెంటులో హిందూ కార్డ్ బిల్, బీసీ రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టిన సందర్భంలో చాలామంది దానికి అడ్డుపడడం జరిగిందన్నారు. అయితే అప్పుడు తన న్యాయ శాఖ మంత్రి పదవిని సైతం లెక్కచేయకుండా వదిలిపెట్టడం అంబేద్కర్ గొప్పతనాన్ని మానవతావాదాన్ని అర్థం చేసుకోవాలన్నారు. అంబేద్కర్ ఆలోచన విధానాన్ని అందరూ అనుసరించే ఉద్బోదించారు. అధ్యాపకులు మాట్లాడుతూ విద్యార్థుల సంఘటితంగా పోరాడి హక్కులను సాధించాల న్నారు. ఒక నిమిషం మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్య క్రమంలో డైరెక్టర్, ప్రిన్సిపాల,ఎన్ఎస్ఎస్, ఎన్సిసి ఫిజికల్ ఎడ్యుకేషన్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయంగా ముగించారు.

# కురుమలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలి

### సంఘం జిల్లా అధ్యక్షుడు సిద్దాల దశరథ



నూతన కమిటీకి ఎన్నిక ధృవ పత్రాన్ని అందజేస్తున్న ఎన్నికల అధికారి

**సరూర్‌నగర్, డిసెంబరు 8 ప్రభాతవార్త:** కురుమలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని రంగారెడ్డి జిల్లా కురుమ సంఘం అధ్యక్షుడు సిద్దాల దశరథ కురుమ పిలుపునిచ్చారు. మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలంలోని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కురుమ సంఘం సర్వసభ్య సమావేశం ఆదివారం స్థానిక సిద్దాల దశరథ కాంప్లెక్స్‌లో జరిగింది. ఈ సందర్భంగా దశరథ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ఎన్నికల అధికారిగా వచ్చిన తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం ఉపాధ్యక్షుడు, ఎన్నికల అధికారి కిష్టగోని సదానందం కురుమ సమక్షంలో మీర్‌పేట్ (జిల్లెలగూడ) మున్సిపల్ కార్పొరేషన్ కురుమసంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం దశరథ నూతన కమిటీకి సంబంధించిన ఎన్నిక ధృవ పత్రాన్ని కార్యవర్గానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలో కురుమలు విద్య, ఆర్థిక, రాజకీయ సామాజిక రంగాల్లో చాలా వెనుకబడి ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో జిల్లాలో కురుమ సంఘాల కమిటీలు కురుమ కులస్తులను ఏకతాటిపైకి తెచ్చి వారిని చైతన్యవంతం చేయాలని సూచించారు. ముఖ్యంగా పేద కురుమ విద్యార్థుల చదువులకు ప్రోత్సహించాలనీ అదేవిధంగా పేదల వివాహాలు తదితర కార్యక్రమాలకు సహకరించాలని ఆయన అన్నారు.

**మీర్‌పేట్ సంఘం అధ్యక్షుడిగా వెంకటేష్‌కురుమ**

కాగా మీర్‌పేట్(జిల్లెలగూడ) కురుమ సంఘం నూతన అధ్య క్షుడిగా దెవిరింటి వెంకటేశ్ కురుమ, ఉపాధ్యక్షులుగా అచ్చిని యాదగిరి కురుమ, సిద్దాల శ్రీనివాస్ కురుమ, ప్రధాన కార్యదర్శిగా ప్యాట నర్సింహకురుమ, కార్యదర్శిగా అచ్చిని కార్తీక్ కురుమ, కోశాధికారిగా సిద్దాల నర్సింహ కురుమ, సహాయకార్యదర్శిగా సిద్దాల కృష్ణకురుమ, కార్య వర్గ సభ్యులుగా సిద్దాల జగదీశ్ కురుమ, జోగు శ్రీశైలం కురుమలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# కాంగ్రెస్‌లో చేరినట్లు రుజువు చేస్తే రూ. 11లక్షల ఇస్తా

### హైదరాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జ్ శ్రీనివాస్‌యాదవ్



11లక్షల చెక్కును చూపిస్తున్న శ్రీనివాస్‌యాదవ్

**గోషామహల్, డిసెంబరు 8ప్రభాతవార్త:** భారతీయ రాష్ట్ర సమితి(బిఆర్ఎస్) పార్టీలోనే కొనసాగుతున్నానని, కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు పుకార్లు చేస్తున్నవారు, రుజువు తీసుకొస్తే వారికి చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారి ముందు 11 లక్షల చెక్కును నజరానగా ఇస్తానని హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ గడ్డం శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం పార్టీకార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులతో కలిసి ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ఎంతో క్రమశిక్షణతో రాజకీయాల్లో కొనసాగుతున్న తనను అప్రతిష్ట పాలు చేసేందుకు కొంత మంది వ్యక్తులు తాను భారాసు వీడి ఇతర పార్టీలో చేరనని చేస్తున్న దుష్ప్రచారాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. తనపై ఎంతో విశ్వాసంతో భారాస హైదరాబాద్ లోక్‌సభ టిక్కెట్ పోటి చేయించినట్లు గుర్తు చేశారు. గడ్డం గంగాధర్ ఫౌండేషన్ ద్వారా ఎన్నో సామాజిక ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఇతర ఏ రాజకీయ పార్టీలోనైనా చేరినట్లు ఆధారాలతోసహా నిరూపించాలని సవాలు చేశారు. తాను రాజీనామ పత్రాన్ని అధిష్టానికి పంపించగా, కార్యనిర్వాహక అధ్యక్షులు కెటిఆర్ స్వయంగా పిలిపించారు. వెంటనే పార్టీ సిద్ధాంతాలు, ఉద్యమ స్ఫూర్తిని గుర్తు చేసుకుని తిరిగి తన రాజీనామను ఉపసంహరించుకున్నట్లు గడ్డం శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. ఎట్టి పరిస్థితులోను భారాసను వీడబోనని, సీనియర్లు, కార్యకర్తల సమిష్టి సహకారంతో గోషామహల్ నియోజకవర్గంలో భారాసను క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేసేందుకు అంకిత భావంతో కృషి చేస్తానని వెల్లడించారు. రాబోయే నాలుగు సంవత్సరాలలో భారాసను గోషామహల్ నియోజకవర్గంలో మరింత బలోపేతం చేస్తానన్నారు. సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు హెచ్‌కుమార్, నాయక్,మహేష్ పాల్గొన్నారు.



ఆర్ట్స్ కాలేజ్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న బిఆర్ఎస్‌వి నేతలు

## అక్రమ కేసులు, అరెస్టులపై బిఆర్ఎస్‌వి నేతల నిరసన

**తార్నాక, డిసెంబరు 8 ప్రభాతవార్త:** రాష్ట్రంలో అక్రమ కేసులు, అరెస్టుల పట్ల బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాటం శివ మండిపడ్డారు. ఓ.యూ ఆర్ట్స్ కాలేజ్ ఎదుట అక్రమ కేసులు అరెస్టులపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా స్వామ్య బద్ధంగా ఆందోళనలు చేస్తున్న బీఆర్ఎస్, బీఆర్ఎస్వీ నాయకులను అక్రమంగా అరెస్టు చేసి కేసులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన ముసుగులో నిర్బంధపాలన కొనసాగిస్తుందని మండిపడ్డారు. ప్రభుతం చర్యలకు తాము భయపడేదేలేదన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు రాంబాబు, మల్లేష్ ముదిరాజ్, సూర్యప్రకాష్ తధితరులు పాల్గొన్నారు.

## నగరంలో పలుచోట్ల వర్షం

**హైదరాబాద్, డిసెంబరు 8 ప్రభాతవార్త :** నగరంలో పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. ఆదివారం తెల్లవారుజాము నుంచే పలు చోట్ల చిరుజల్లులు పడింది. అమీర్‌పేట, పంజాగుట్ట, ఖైరతాబాద్, బంజారాహిల్స్, ఎస్ఆర్ నగర్, బేగంపేట, కూకట్‌పల్లి, బాలానగర్, కుత్బుల్లాపూర్, మూసాపేట, నాంపల్లి, మలక్‌పేట, దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్, వనస్థలిపురం, హయత్ నగర్, నాచారం, చెంగిచర్ల తదితరు ప్రాంతాల్లో వర్షం కురిసింది. నగరం మొత్తం మేఘావృతమై ఉన్నది. నగరంలోని పలుచోట్ల మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. ఆగ్నేయ బంగాళాఖాతం, దానికి ఆనుకుని ఉన్న ఈక్వటోరియల్ హిందూ మహా సముంద్రం మీదుగా ఉన్న ఆవర్తన ప్రభావంతో అల్పపీడనం ఏర్పడిందని ఐఎండీ తెలిపింది. ఆదివారం సాయంత్రానికి అది బలపడే అవకాశం ఉందని పేర్కొంది. దీని ప్రభావంతో రాష్ట్రంలో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది.

## పేదలకు దుప్పట్లు పంపిణీ

**నార్సింగి, డిసెంబరు 8 ప్రభాతవార్త :** చలికి వణుకుతూ రోడ్ల పక్కన, ఫుట్‌పాత్‌లపై పడుకున్న పేద వారికి మణికొండకు చెందిన విఆర్‌ఫర్‌యు సంస్థ ప్రతినిధులు దుప్పట్లను పంపిణీ చేశారు. సరోజిని ఆసుపత్రి, బసవ తారక క్యాన్సర్ ఆసుపత్రి తదితర ప్రాంతాలలో ఉన్న పేదలకు దుప్పట్లను అందజేశామని విఆర్‌ఫర్‌యు సంస్థ అధ్యక్షులు బాపూజీ, కార్యదర్శి డిఎస్ఆర్.దాస్‌లు తెలిపారు. గత 9.సంవత్సరాలుగా మణికొండ మున్సిపల్ ప్రాంతాలలో సామాజిక సేవలు చేస్తున్నామని, ఇప్పుడు రాజధాని హైదరాబాద్ పరిధిలో కూడా ఉడతా భక్తిగా పేదలకు సహాయం చేశామని వివరించారు. ఇలాంటి మంచి కార్యాలను భవిష్యత్తులో సైతం కొనసాగించేందుకు మావంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు నాగేంద్రరావ్, ప్రదీప్‌రావ్, ప్రభావతి, విజయలక్ష్మీ, రంగాచారి, శివరామకృష్ణా తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**చార్మినార్, డిసెంబరు 8 ప్రభాతవార్త :** ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్‌పార్టీ బహదూర్‌పుర నియోజకవర్గం ఇన్‌చార్జీ పులిపాటి రాజేష్‌కుమార్ అన్నారు. బహదూర్‌పూర్ నియోజకవర్గంలోని దూద్‌బౌలి, కిషన్‌బాగ్ డివిజన్లలో ఆదివారం ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పులిపాటి రాజేష్ కుమార్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేసి బాణసంచా కాల్చారు. అనంతరం ప్రజలకు కాంగ్రెస్ నాయకులు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజేష్‌కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిలో యాభై ఐదు వేల ఉద్యోగాలను భర్తీ చేసిందని, ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్ళను ప్రభుత్వం అందజేస్తుందన్నారు. కార్యక్రమంలో దూద్‌బౌలి డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు భానుచందర్ యాదవ్,కిషన్‌బాగ్ డివిజన్ కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నసీర్‌ఖాన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు అలీషాన్,అబేద్ అలీ,బారిఖాన్,సయ్యద్ మక్బూల్,నసీర్ ఫారూఖీ, యువజన కాంగ్రెస్ నాయకులు జ్యోతి శెట్టి, ఇబ్రహీం, జహంగీర్, అరవింద్, రామకృష్ణ షఫీ, అహ్మద్, సంతోష్, సుమన్ శెట్టి, అంబికా పాల్గొన్నారు. జగద్గిరిగుట్టలో కాంగ్రెస్ ప్రజాపాలన విజయోత్సవాల సంబరాలు

## జగద్గిరిగుట్టలో విజయోత్సవ సంబరాలు

**జగద్గిరిగుట్ట, డిసెంబరు 8, ప్రభాతవార్త :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కాంగ్రెస్ ప్రజాపాలన సంబరాలలో భాగంగా 126 డివిజన్ జగద్గిరిగుట్ట పరిధిలోని శివ నగర్ లో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని జెండా ఆవిష్కరించారు. అనంతరం కాలనీ వాసుల సిసి రోడ్స్ అభివృద్ధి కొరకు తెలుపగ అక్కడి రోడ్లను పరిశీలించి సానుకూలంగా స్పందించి త్వరలోనే వారి సమస్యలపై అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు గణేష్, సాంబశివరావు, సంతోష్, రామకృష్ణ, జావిద్, రవీందర్, శ్రీనివాస్ చారి, నాగరాజు, మాధవరావు, రాఘవేంద్ర, కుర్మయ్య సీనియర్ కాంగ్రెస్ నాయకులు రషీద్ బేగ్, నరేందర్ రెడ్డి బుచ్చిరెడ్డి, రత్నేశ్వరరావు, రత్నకుమారి, అనిత, వెంకటేశ్వరరావు, సత్యనారాయణ, వేణు పాల్గొన్నారు.

## అర్హులందరికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం

**నార్సింగి, డిసెంబరు 8 ప్రభాతవార్త :** అర్హులందరికి ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం జరుగుతుందని మణికొండ మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్ పేర్కొన్నారు. ఆదివారం మణికొండ మున్సిపల్ పరిధిలోని చిత్రపురికాలనీ ఎల్ఐజి, కుతుబ్‌షా ఎన్‌క్లేవ్ కాలనీలలో ప్రజాపాలనలో భాగంగా ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు చేసుకున్న వారి ఇళ్లను సర్వేచేశారు. దరఖాస్తు పెట్టుకున్నవారి ఇళ్లకువెళ్లి సర్వే చేస్తామని, ప్రభుత్వ నిబంధనల కిందకు వచ్చిన అర్హులైనవారిని ఎంపికచేసి వారికి ఇళ్లు మంజూరు అయ్యేలా చూస్తామని కమీషనర్ వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్, సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీనాగదేవత పూజ కార్యక్రమం

**చార్మినార్,డిసెంబరు 8 ప్రభాతవార్త :** ఘాన్సీ బజార్‌లోని వైదిక వచనాలయంలో ఆదివారం శ్రీనాగదేవత పూజ జరిగింది. ఘాన్సీ బజార్, కోకరివాడి, షక్కర్‌కోట, ఝూలా, ఆనంద్‌గల్లీ, చేలాపుర, రికాబ్‌గంజ్‌తో పాటు పలు ప్రాంతాలకు చెందిన భక్తులు శ్రీ నాగదేవతకు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం అన్నకూట్ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో నాగ దేవత మందిరం కమిటి ప్రతినిధులు బాబూరావు,జ్యోతి,సీనియర్ బిజెపి నాయకులు కమల్ కిశోర్ శర్మతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఘనంగా గీతా జయంతి మహోత్సవం!

**నిజాంపేట్, డిసెంబరు 8, ప్రభాతవార్త** భగవద్గీత ఈ భూమిపై అవతరించిన శుభ సందర్భాన్ని పురస్కరించుకుని నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతినగర్‌లో శనివారం సాయంత్రం 5161వ గీతా జయంతి మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గీతా పరివార్ నిర్దేశంతో డాక్టర్ ఎమ్.ఆర్.ఎస్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భగవద్గీత, కృష్ణ పూజ, భగవద్గీతా శ్లోకాల సామూహిక పారాయణంతోపాటు చిన్నారు లకు క్విజ్, రంగులు పూరించే పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. భగవద్గీతా శ్లోకాలను కంఠస్థం చేసిన వారిని సత్కరించారు.

ఈ కార్యక్రమానికి ముందుగా శ్రీకృష్ణుడి ప్రతిమ, భగవద్గీతా గ్రంథాలను పల్లకిలో ఉంచి పురవీధుల్లో శోభా యాత్ర నిర్వహించారు. గీతా పరివార్ దక్షిణాంచల్ ప్రముఖ్ హరినారాయణ్ వ్యాస్ ముఖ్య అతిథిగా, ఆర్ఎస్ఎస్ ధర్మజాగరణ ప్రముఖ్ అచ్యుత మురహరి ముఖ్యవక్తగా విచ్చేసి తమ అమూల్య సందేశాన్ని వినిపించారు. శ్రీ పట్టాభి రామాంజనేయ స్వామి దేవస్థానం



భగవద్గీతా శోభాయాత్రను ప్రారంభించిన గీతాపరివార్ దక్షిణాంచల్ ప్రముఖ్ హరినారాయణ వ్యాస్

కమిటీ చైర్మన్ చల్లా సుధీర్ రెడ్డి, బేతి రాజారెడ్డి, ఉప్పల సత్యనారాయణ, ఆలయ కమిటీ సభ్యుల సహకారంతో ఆలయ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో మైలారంఅశోక్, రామాంజనేయులు, శేఖర్, రవి వర్మ, మంతెన హరిత, సూర్యనారాయణ, భాస్కర రావు, రవీంద్ర, అపర్ణ, ధనరాజ్, సత్య కాటేపల్లి, రాములు నాయక్, శ్రీనివాస్ భరత్ ముఖ్, వెంకట రెడ్డి, బాలాజీ, తులసీ దాస్, నాగలక్ష్మీ, కూర్మ రాజు, మాధవీలత, మూర్తి, లలిత,శిల్ప లత, స్వాతి, వీరాంజనేయులు, నూలి రవీంద్ర, మధుసూదన్ పాల్గొన్నారు.



ప్రజాపాలన విజయోత్సవాలలో పాల్గొన్న పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

## ఘనంగా ప్రజాపాలన విజయోత్సవాలు

**ఉప్పల్, డిసెంబరు 8 ప్రభాతవార్త :** రామంతాపూర్‌లో ప్రజాపాలన విజయోత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. రామతాపూర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పార్టీ ఇంచార్జీ మందముల పరమేశ్వర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఏడాది కాలంలో సిఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి అందించేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ప్రజల కోసం పనిచేసే వారికి తగు గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి తౌఫిక్, డివిజన్ అధ్యక్షుడు ఎం.డి.రఫీక్, అకారపు అరుణ్, వల్లపు శ్రీకాంత్‌యాదవ్, జలీల్‌పాషా, గరిక సుధాకర్, భాస్కర్, శాగ శ్రీధర్, సతీష్‌గౌడ్, ముత్యాల బాబు, అశోక్, నామ్ రాజిరెడ్డి, ఉపేందర్‌రెడ్డి, సందీప్, అరుణ్ సాయి, భాస్కర్, సంధ్యారాణి, ముత్యాల లక్ష్మణ్, హనుమంతు, గణేష్, జంగయ్య, గాయత్రి, అంబిక తదితరులు పాల్గొన్నారు.

## రామంతాపూర్‌లో ఘనంగా అయ్యప్ప మహాపడిపూజ

**ఉప్పల్, డిసెంబరు 8 ప్రభాతవార్త :** రామంతాపూర్ డివిజన్‌లో ఎం.ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన అయ్యప్ప మహాపడిపూజ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన పూజ కార్యక్రమానికి ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, కార్పొరేటర్ బండారు శ్రీవాణి తదితరులు పాల్గొని పూజలు నిర్వహించారు. అయ్యప్ప పూజలు భక్తి శ్రద్ధలతో చేసుకోవాలని, ఉత్సవాలకు తగు సహకారం అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా అయ్యప్పపూజలు నిర్వహించి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షుడు బండారు వెంకట్రావ్ తదితరులు పాల్గొన్నారు.

**ఉప్పల్‌లో...**

**ఉప్పల్, డిసెంబరు 8 ప్రభాతవార్త :** ఉప్పల్ డివిజన్ లక్ష్మారెడ్డికాలనీలో మేకల తరుణ్‌రెడ్డి, పుద్వీరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం అయ్యప్ప మహాపడిపూజ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమానికి ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మందముల పరమేశ్వర్‌రెడ్డి, కార్పొరేటర్ ఎం.రజితరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ అయ్యప్ప పూజలు ఆనందోత్సవాలతో చేసుకోవడం అభినందనీయమన్నారు. అయ్యప్ప భక్తులకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. అనంతరం వెంకటేశ్వరకాలనీలో గడ్డం శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పూజ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

**హైదరాబాద్ శివార్లలో...**

**సరూర్‌నగర్, డిసెంబరు 8 ప్రభాతవార్త:** హైదరాబాద్ నగర శివార్లలోని బాలాపూర్ సామల పాపిరెడ్డి గార్డెన్స్‌లో ఆదివారం పదునెట్టాంబడి అయ్యప్ప స్వామి మహాపడి పూజోత్సవం వైభవంగా జరిగింది. బాలాపూర్‌కు చెందిన గురుస్వామి కళ్లెం మాధవరెడ్డి 18వ సారి మాలధారణ చేసిన సందర్భంగా గ్రామ అయ్యప్ప సన్నిధానం ఆధ్వర్యంలో పద్దెనిమిదవ మెట్టు మహాపడి పూజను కనుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప నామ స్మరణ, భజనలు, పూజలతో బాలాపూర్ మార్మోగింది. మాధవరెడ్డి గురుస్వామి భక్తిశ్రద్ధలతో అయ్యప్పకు పంచామృత అభిషేకాలు నిర్వహించిన అనంతరం వందలాది మంది అయ్యప్ప స్వాములు, భక్తుల శరణు ఘోషల నడుమ మధ్య పద్దెనిమిది మెట్ల పడిని వెలిగించారు. ఈ పూజోత్సవానికి హైదరాబాద్ నగర మాజీ మేయర్, మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి గురుస్వామి, టికెఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ తీగల హరినాథ్‌రెడ్డి గురుస్వామి, బాలాపూర్ కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్‌రెడ్డి గురుస్వామి, సప్పిడి జంగారెడ్డి గురుస్వామి, జూకంటి సురేష్‌గౌడ్ గురుస్వామి, కర్రె కృష్ణ గురుస్వామిలతో పాటు వంగేటి లక్ష్మారెడ్డి, గుండోజు రఘునందనచారి, కళ్లెం ఎల్లారెడ్డి, అత్తాపురం శ్రీనివాస్‌రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

## శబరిమలకు బయలుదేరిన అయ్యప్పస్వాములు

**ఉప్పల్, డిసెంబరు 8 ప్రభాతవార్త :** రామంతాపూర్‌లోని సత్యనారాయణస్వామి దేవాలయంలో ఇరుముడి కట్టుకొని శబరిమలకు పలువురు అయ్యప్పస్వాములు బయలుదేరారు. తవిడబోయిన గిరిబాబు గురుస్వామి ఆధ్వర్యంలో పబ్బోజు బిక్షపతి చారి, ఎడ్ల శంకరయ్య, పబ్బోజు నవీన్‌చారి, ఉదయ్‌కుమార్, టి.ప్రవీణ్, బ్రహ్మాచారి తదితరులు ర్యాలీగా బయలుదేరారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో అయ్యప్పపూజలను ఆనందోత్సవాలతో చేసుకుని స్వామివారి దర్శనానికి తరలివెళ్లడం ఎంతో ఆనందాన్ని ఇస్తుందన్నారు. అయ్యప్ప పూజలకు ప్రతి ఒక్కరు సహకారం అందించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## అనాథ పిల్లలకు ఉచితంగా పుష్ప సినిమా ప్రదర్శన

**ఉప్పల్, డిసెంబరు 8 ప్రభాతవార్త :** ఉప్పల్‌లోని శ్రీ కృష్ణ థియేటర్‌లో ఆదివారం అనాథ పిల్లలకు రంజిత్ అండ్ టీమ్, సాయి సేవా సమితి నిర్వహకులు జె.సాయిబాబా ఆధ్వర్యంలో ఉచితంగా పుష్ప సినిమా ప్రదర్శించారు. ఈ సందర్భంగా సుమారు 65 మంది పిల్లలకు సినిమయాను ఉచితంగా చూపించిన నిర్వహకులను ఉప్పల్ చిరంజీవి యువత అధ్యక్షుడు బోరంపేట జయకృష్ణ, ఉప్పల్ అల్లు అర్జున్ ఫ్యాన్స్ అధ్యక్షుడు మామిళ్ల రాజు, మధు, తదితరులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ అనాథ పిల్లలకు చిత్రాన్ని చూపించిన నిర్వహకులను అభినందించారు. పేదల కోసం సహాయం చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని సూచించారు. కార్యక్రమంలో నేతలు ఒకాసు సాయి, రాజశేఖర్‌రెడ్డి, నితిన్‌తేజ, హరి తదితరులు పాల్గొన్నారు.

## నేడు మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ కార్యాలయం ప్రారంభోత్సవం



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు

**దుండిగల్, డిసెంబరు 8 ప్రభాతవార్త:** దుండిగల్ మున్సిపాలిటి పరిధి గండి మైసమ్మలోని మేడ్చల్ జిల్లా భారాస కార్యాలయాన్ని సోమవారం భారాస కార్యానిర్వాహక అధ్యక్షులు, మాజీమంత్రి కల్వకుంట్ల తారకరామారావు ప్రారంభించనున్నారు. ఈమేరకు ఆదివారం ప్రారంభోత్సవం ఏర్పాట్లను భారాస జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, ఎమ్మెల్యే వివేకానంద్ పరిశీలించి నియోజకవర్గం పరిధిలోని ముఖ్యులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మన ప్రియతమ నేత, వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కెటిఆర్ ముఖ్య అతిథిగా విచ్చేసి పార్టీ కార్యాలయంతో పాటు తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, క్రియాశీలక నాయకులు సమన్వయంతో పనిచేసి భారీ సంఖ్యలో గులాబీ శ్రేణులు పాల్గొనే చూసుకోవాలన్నారు. అత్యంత భారీ జనసందోహంతో వేడుకలను విజయవంతం చేయాలని, అదే విధంగా ఏటువంటి పొరపాట్లు జరగకుండా వాలంటీర్లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.




డ్రగ్స్ రహిత తెలంగాణ కార్యక్రమంలో భాగంగా డిసెంబరు 21న నెక్లెస్‌రోడ్డులో నిర్వహిస్తున్న 2కె రన్ పోస్టర్‌ను విడుదల చేస్తున్న తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ చైర్మన్ దిల్‌రాజు తదితరులు

## 29 మందికి కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

**ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 8, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్‌కు చెందిన 29 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేసినట్లు మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఘట్‌కేసర్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ మహేందర్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నట్లు చైర్మన్ తెలిపారు.

## ప్లాట్లు తమకు దక్కేంతవరకు ఉద్యమం

### ఏకశిలా నగర్ బాధితులు




కొర్రెముల ఏకశిలా నగర్ ప్లాట్ల బాధితులు అసోసియేషన్ ఆధ్వర్యంలో సమావేశమైన దృశ్యం

**ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 8, ప్రభాతవార్త:** తమ ప్లాట్లు తమకు దక్కేంతవరకు ఉద్యమం కొనసాగిస్తామని కొర్రెములలోని ఏకశిలా నగర్ ప్లాట్ ఓనర్స్ వేల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అన్నారు. పోచారం మున్సిపల్ కొర్రెముల ఏకశిలా నగర్ ప్లాటు ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ప్లాట్ల బాధితులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు మణిక్యాలరావు, శివారెడ్డిలు మాట్లాడుతూ గత 17 సంవత్సరాలుగా ఏకశిలా నగర్ ప్లాట్ ఓనర్స్‌సాగిస్తున్న ఉద్యమం తుది దశకు చేరుకుందని అతి త్వరలోనే అన్ని అనుమతులతో తమ తమ స్థలాల్లో ఇండ్లు నిర్మించుకునేందుకు అసోసియేషన్ కృషి చేస్తుందని అన్నారు. ఏకశిలా నగర్‌లో ప్లాట్ల యాజమానులు అసోసియేషన్‌కు సహకరించి వారం వారం చేపట్టబోయే కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. బాధితులంతా ఐక్యమత్యంగా ఉండి ఉద్యమించాల్సిన అవసరముందని అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు మణిక్యాల రావు, ప్రధాన కార్యదర్శి శివారెడ్డి, న్యాయవాది జుబేర్ అక్రం, సభ్యులు ముత్తిరెడ్డి, శ్రీనివాస్‌రావు, మాటూరి రవి, ధర్మేంద్ర, బాల్‌రాజ్ పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో శ్రీ అయ్యప్ప స్వామి శోభాయాత్ర



**ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 8, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ నారపల్లి శ్రీ సీతారామాంజనేయ దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో శ్రీ అయ్యప్ప స్వామి శోభాయాత్ర ఆదివారం జరిగింది. మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ నుండి నారాపల్లి వరకు శ్రీ అయ్యప్ప స్వామి శోభాయాత్ర జరిగింది. అంగరంగవైభవంగా జరిగిన అయ్యప్ప స్వామి శోభాయాత్రలో అయ్యప్ప మాలాధారణ చేపట్టిన భక్తులు పాల్గొని నృత్యాలు చేస్తూ,స్వామి వారిని కీర్తిస్తూ పాటలు పాడుతూ శోభయాత్ర జరిగింది. ఈ కార్యక్రమంలో శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పవిత్ర సంప్రదాయానికి శ్రద్దతో అన్నప్రసాదం



అన్నప్రసాదం ఏర్పాటు చేసిన టీచర్ రవీందర్‌రెడ్డి దంపతులు

**కొత్తూర్, డిసెంబర్ 8, ప్రభాతవార్త :** కొత్తూర్ పురపాలక పరిధిలోని శ్రీశివమారుతి ఆలయంలో అయ్యప్ప సేవ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో శనివారం టీచర్ రవీందర్‌రెడ్డి దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... అన్నదానం మన సంస్కృతిలో అత్యంత పవిత్రమైన కార్యంగా పరిగణించబడుతుందన్నారు. ఇది మానవత్వాన్ని, సమాజంలో సత్సంగాన్ని ప్రోత్సహించే గొప్ప సంప్రదాయం, అయ్యప్ప స్వామి భక్తులు మాల ధరించి 41రోజుల పాటు నిష్ఠగా పూజలు నిర్వహించడం గొప్ప బాధ్యతతో కూడుకున్నది. ఈ కార్యక్రమంలో మేము భాగస్వాములం కావడం ఆనందానిస్తుందన్నారు. టీచర్ రవీందర్ దంపతులను అయ్యప్ప సేవా సమితి సభ్యులు ఘనంగా శాలువాతో సత్కారం చేశారు. ఈకార్యక్రమంలో గురుస్వామి కౌన్సిలర్ మాదారం నరసింహగౌడ్, ఎర్రవల్లి నాగరాజుచారి, ఆంజనేయులు, నాయకులు పెద్దిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి,వెంకట్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

**మొయినాబాద్, 8, ప్రభాతవార్త :** మొయినాబాద్ మండల పోలీస్‌స్టేషన్ పరిధిలోని నాగిరెడ్డిగూడ గ్రామా సమీపంలోని హిమాయత్‌సాగర్ చెరువులో ఓ గుర్తుతెలియని వ్యక్తి యొక్క మృతదేహం లభ్యమైంది, పోలీసులుత తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని హిమాయత్‌నగర్ గ్రామ సమీపంలోని లేక్ పెట్రోలింగ్ చేసేవ వ్యక్తి గుర్తుతెలియని శవాన్ని గుర్తించామని పిర్యాదుచేశారు, ప్రతి రోజుమాదిరిగానే ఆదివారం ఉదయం 9:30 గంటల సమయంలో లేక్‌పెట్రోలింగ్ చేసే వ్యక్తి భీమ్‌రావ్ అనే వ్యక్తితో కలిసి పెట్రోలింగ్ చేస్తున్నపుడు నాగిరెడ్డిగూడ గ్రామ సమీపంలోని హిమాయత్‌సాగర్ చెరువులో గుర్తుతెలియని వ్యక్తి యొక్క మృతదేహం పడి ఉండడం చూసి పోలీసులకు పిర్యాదుచేశారు, మృతదేహం చెరువులో పడి దాదాపు ఒక వారం రోజుల క్రితం పడి ఉన్నట్లు మృతదేహం చూస్తే అర్దమౌతుందన్నారు, మరణించిన వ్యక్తి పై దుస్తువులు బ్లాక్ మరియు యాష్ మరియు బ్లూ కలర్ షర్ట్, బ్లూ, కలర్ ప్యాంట్ యాష్ కలర్ అండర్‌వేర్ రెడ్‌కలర్ పట్టి, రెడ్‌వైట్ కలర్ బనీన్‌తో పడి ఉన్నదు పోలీసులు ఈ మేరకు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు,

## రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

**మేడ్చల్, డిసెంబర్ 8. ప్రభాతవార్త :** గుర్తు తెలియని మృతదేహం లభ్యమైన సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ మండలంలోని కండ్లకోయ ఓఆర్ఆర్ జంక్షన్ వద్ద ఓ వ్యక్తి మృతదేహం పడి ఉన్న విషయాన్ని గమనించిన స్థానికులు పోలీసులు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించిన పోలీసులు తెల్లవారు జామున గుర్తు తెలియని వాహనం డీ కొట్టడంతో అతను మృతి చెంది ఉంటాడని అనుమానం వ్యక్తం చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించి మృతుడి వివరాలు తెలియకపోవడంతో గుర్తు తెలియని మృతదేహంగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



సర్దార్‌పాపన్నకు నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి, కౌన్సిలర్ వెంకట్‌రెడ్డి

## సర్దార్‌పాపన్న సేవలు చిరస్మరణీయం

**ఘట్‌కేసర్, డిసెంబర్ 8, ప్రభాతవార్త:** బహుజనధీరుడు సర్దార్‌పాపన్న సేవలు చిరస్మరణీయమని మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ పాపన్న చౌరస్తాలో ఆదివారం సర్దార్ పాపన్నగౌడ్ విగ్రహానికి 87వ వారం నిత్యపూలమాళ కార్యక్రమం గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డితో పాటు ఘట్‌కేసర్ మున్సిపల్ కౌన్సిలర్ చందుపట్ల వెంకట్‌రెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని సర్వాయి సర్దార్‌పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా సర్దార్ పాపన్నగౌడ్ బహుజనుల కోసం చేసిన పోరాటాలను వారు కొనియాడారు. ఈకార్యక్రమంలో పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్‌రెడ్డి, మాజీ ఎంపిపి బండారి శ్రీనివాస్‌గౌడ్, మాజీ జడ్పీటీసీ మంద సంజీవరెడ్డి, సహకారసంఘం మాజీ చైర్మన్ సార శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్ బండారి అంజనేయులు, గౌడ సంఘం నాయకులు లగ్గోని రమేశ్‌గౌడ్, అబ్బగోని వెంకట్‌రావుగౌడ్, బండ్లగూడెం కిషోర్‌గౌడ్, అబ్బగోని నాగరాజుగౌడ్, పల్లె విజయ్‌గౌడ్, సార నంబియార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శిగా క్రాంతిగౌడ్

**ఘట్‌కేసర్, డిసెంబర్ 8, ప్రభాతవార్త:** మేడ్చల్ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధానకార్యదర్శిగా బండ్లగూడెం క్రాంతిగౌడ్ ఎన్నికయ్యారు. ఇటీవల జరిగిన యూత్ కాంగ్రెస్ విభాగం ఎన్నికల్లో జిల్లా ప్రధాన కార్యదర్శిగా తిరిగి క్రాంతిగౌడ్ ఎన్నికైనట్లు ఆన్‌లైన్‌లో ప్రకటించారు. ఈసందర్భంగా ఆయన పలువురు నాయకులను మర్యాదపూర్వకంగా కలువగా శాలువాతో సన్మానించారు. టీపీసీసీ ఓబీసీ సెల్ చైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్, మేడ్చల్ డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, మేడ్చల్‌బ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, మండల కోశాధికారి బండ్లగూడెం అనిల్‌కుమార్‌గౌడ్‌లను క్రాంతిగౌడ్ కలిశారు. తన ఓటు వేసి గెలిపించిన యూత్ కాంగ్రెస్ కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఫార్మసీ నైపుణ్య శిక్షణ ధృవీకరణ శిక్షణ

**ఘట్‌కేసర్, డిసెంబర్ 8, ప్రభాతవార్త:** ఔషధరంగంలో వస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ ఫార్మసీ కౌన్సిల్ రిజిస్ట్రార్ యోగనందం అన్నారు. వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో ఈనెల 5 నుంచి 8 వరకు ఏయూ ఫార్మసీ విభాగం-ప్రధానమంత్రి కౌశల్ వికాష్ యోజన (పిఎంకెవివై4.0) పరిధిలో రికగ్నిషన్ ఆఫ్ ప్రైర్ లెర్నింగ్ కార్యక్రమం కింద నమోదిత ఫార్మసిస్ట్‌ల కోసం ఉచిత ఉన్నతి నైపుణ్య శిక్షణ, ధృవీకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. మొదటి బ్యాచ్ శిక్షణ లక్ష్యం వ్యక్తుల ఉద్యోగార్హత, కేరీర్ అభివృద్ధి సాధించడం అని తెలిపారు. స్కిల్ ఇండియా, నేషనల్ స్కిల్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్ఎస్‌డిసి), నేషనల్ కౌన్సిల్ ఫర్ ఒకేషనల్ ఎడ్యుకేషనల్ అండ్ ట్రైనింగ్ (ఎన్‌సివిఈటి), ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియాతో కలిసి ఈశిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. రాష్ట్ర ఫార్మసీ కౌన్సిల్ రిజిస్ట్రార్ యోగనందం, హైదరాబాద్ సి.డి.ఎస్.ఓ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ శివదేవ్, ఎల్ఎస్ఎస్ఎస్‌డీసీ అమరేంద్రబాబులు హజరై ప్రసంగించారు. ఈకార్యక్రమంలో ఫార్మసీ డీన్ డాక్టర్ వసుధభక్షి, కన్వీనర్ డాక్టర్ బాబాశంకర్‌రావు, సమన్వయకర్త పి.వెంకటేశ్వరరావు, ఫార్మసీ అధ్యాపకులు పాల్గొన్నారు.

## మేధాశక్తికి హ్యకథాన్లు దోహదం: శ్రీకాంత్

**ఘట్‌కేసర్, డిసెంబర్ 8, ప్రభాతవార్త:** విద్యార్థులకు సాంకేతిక పోటీలు వేధాశక్తిని పెంపొందించుకునేందుకు దోహదం చేస్తాయని టాస్క్ సీఈఓ శ్రీకాంత్ తెలిపారు. వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో ఐటీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన హాక్‌అటాక్ కార ్యక్రమం ఘనంగా ముగిసింది. టాస్క్, ఐబిఎం, బ్లాక్ కోడ్ సహకారంతో రెండు రోజుల పాటు కార్యక్రమాన్ని నిర్వహించగా ముగింపులో టాస్క్ సీఈఓ శ్రీకాంత్‌సిన్హా పాల్గొని విద్యార్థుల హ్యకథాన్ సాంకేతిక నైపుణ్యాలను పరిశీలించి ఉత్తమ జట్టుని విజేతగా ప్రకటించారు. వివిధ కళాశాల నుంచి 710 మ ంది రిజిస్టర్ చేసుకొని ఉత్సాహంగా పోటీల్లో భాగస్వాములు అయ్యారు. అకాడమిక్, ప్లానింగ్ డీన్ కెఎస్.రెడ్డి, డీన్ విజయ్‌కుమార్, పరీక్షల డీన్ ముత్తారెడ్డి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ నితిశాశర్మ, సైబర్ సెక్యూరిటీ కోఆర్డినేటర్ వైవి.రెడ్డి, ఎంసీఏ కోఆర్డినేటర్ శేఖర్‌రెడ్డి, పృధ్వీరాజ్, ఆనంద్‌బాబు, ఆశాలత, సౌజన్య, సాయికృష్ణ, రవిరాజు, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీఅయ్యప్పస్వామి మహాపడిపూజ



అయ్యప్పపూజలో పాల్గొన్న మల్లారెడ్డి, స్వాములు, భక్తులు

**ఘట్‌కేసర్, డిసెంబర్ 8, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ శివారెడ్డిగూడలో ఆదివారం శ్రీఅయ్యప ్రస్వామి మహాపడిపూజ ఘనంగా నిర్వహించారు. శివారెడ్డిగూడ శ్రీదండ్లగడ్డ ప్రసన్నవీరాంజనేయస్వామి దేవాలయంలోని శ్రీధర్మశాస్త్రసేవాసమితి ఆధ్వర్యంలో ఆలయ ఆవరణలో సాముహిక పడిపూజ వైభవంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్న అయ్యప్పదేవాలయం నుంచి గుర్రపు బగ్గీపై అయ్యప్పస్వామి ఉత్సవమూర్తిని కేరళ వాయిద్యాలతో అయ్యప్ప శరణుఘోషతో శివారెడ్డిగూడ దేవాయం వరకు ఊరేగింపుగా తీసుకువచ్చారు. సన్నధానం స్వాములు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి పూజను తిలకించారు. పలువురు ప్రజాప్రతిని ధులు, నాయకులు స్వామిని దర్శించుకోగా నిర్వహకులు వారిని శాలువాలతో సన్మానించారు. గురుస్వామి సామల మల్లారెడ్డి ఆధ్వర్యంలో స్వామి పంచామృతం, పూలు, పండ్లతో అభిషేకం చేశారు. అయ్యప్పగీతాలతో స్వాములు కొలచి పూజలు చేశారు. స్వామియే శరణం అయ్యప్ప అనే స్మరణతో పదెనెట్టాంబడిపై కర్పూరహరతులు వెలిగించారు. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణమంతా కిటకిటలాడింది. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేసి అన్నప్రసాద వితరణ చేశారు. మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, మాజీ జడ్పీచైర్మన్ శరత్‌చంద్రారెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షుడు తోట కూర వజ్రేశ్‌యాదవ్, మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్, వైస్‌చైర్మన్ మాధవరెడ్డి, పీఎంసీ ఉపమేయర్ శివకుమార్‌గౌడ్, మాజీ ఎంపిపి శ్రీనివాస్‌గౌడ్, మాజీ జడ్పీటీసీ సంజీవరెడ్డి, ఆర్‌బిఎస్ మాజీ సమన్వయకర్త అంజిరెడ్డి, బిబ్లాక్ అధ్యక్షులు మహేశ్‌గౌడ్, ఆలయ చైర్మన్ రాంరెడ్డి, సన్నిధానం గురుస్వామములు తదితరులు పాల్గొన్నారు.

## వాకర్స్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

**ఘట్‌కేసర్, డిసెంబర్ 8, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ గురుకుల్ వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఇటీవలే సార చిన్న శ్రీనివాస్‌గౌడ్ ఎన్నికకాగా ఆయన పూర్తి స్థాయి కార్యవర్గాన్ని అందరితో చర్చించి ఎంపిక చేశారు. వాకర్స్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సాల్వేరు కిరణ్, ఉపాధ్యక్షులుగా గోదా సురేశ్‌యాదవ్, ప్రధానకార్యదర్శిగా మంగు శ్రీనివాస్, కోశాధికారిగా సార రాజు, సంయుక్త కార్యదర్శిగా లక్ష్మణ్‌గౌడ్‌లను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా అసోసియేషన్ సభ్యులు నూతన కార్యవర్గాన్ని శాలువాతో సన్మానించారు.





ముత్తైదువులకు పాదపూజ నిర్వహిస్తున్న శ్రీశ్రీ శంకర్‌స్వామీజీ

## సమానత్వమే సనాతన ధర్మం..!

### ముత్తైదువులకు పాదపూజ నిర్వహించిన శంకర్‌స్వామీజీ

**తాండూరు, డిసెంబరు 8, ప్రభాతవార్త :** సమానత్వమే సనాతన ధర్మం అని శ్రీ మాణికేశ మహాసంస్థానము ఫీఠాధిపతి, తెలంగాణ సాధు పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీశ్రీ శంకర్‌స్వామీజీ అన్నారు. ఆదిఆరం తాండూరు పట్టణంలోని తులసీగార్డెన్‌లో దళిత సామాజిక వర్గానికి చెందిన 108మంది ముత్తైదువులకు (సువాసినులకు) పాదపూజ కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ సాధు పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీశ్రీ శంకర్‌స్వామీజీ ఆద్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పూజ్యశ్రీ పరమాత్మ నందగిరి స్వామీజీ(శ్రీలక్ష్మినారాయణ ఆశ్రమం గంగాపూర్), నిర్మలానందగిరి స్వామీజీ(నిజామాబాద్), విశ్వత్మానందగిరి స్వామీజీ(భద్రాచలం), శివస్వామీజీ(మౌనస్వామి ఆశ్రమం శ్రీశైలం), జయశ్రీ మాతాజీ(దండోతి), ప్రభుశ్రీ తాయి మాతాజీ(గుల్బర్గా), కృష్ణవేణి మాతాజీ( నల్గొండ), పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా గోపూజ, యజ్ఞము తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం దళిత సామాజిక వర్గానికి చెందిన 108మంది ముత్తైదువులకు శ్రీ మాణికేశ మహాసంస్థానము ఫీఠాధిపతి శ్రీశ్రీ శంకర్‌స్వామీజీ పాదపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సనాతన ధర్మంలో కుల, జాతి బేదాలకు తావులేదని, సమానత్వమే సనాతన ధర్మమని నిరూపించేందకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు. చరిత్రలోనే ప్రప్రథమంగా దళిత సామాజిక వర్గానికి చెందిన 108మంది ముత్తైదువులకు పాదపూజ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్న, వివిద సంఘాల నాయకులు, స్వామీజీలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలకు భారీ విరాళం

### ఎమ్మెల్యే శంకర్ స్నేహితుడు, ప్రముఖ రియల్టర్ సూరి ఔదార్యం

**షాద్‌నగర్, డిసెంబరు 08 (ప్రభాతవార్త) :** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి దాతలు స్వచ్ఛందంగా భారీ విరాళాలను అందజేస్తున్నారు. దాదాపు పది కోట్ల రూపాయల వ్యయంతో అత్యాధునిక విధానాలతో నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణం కోసం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్నేహితుడు, శ్రీసూర్య డెవలపర్స్ మేనేజింగ్ డైరెక్టర్ సూరి తన తండ్రి కేర్తిశేషులు కంచి వెంట సుబ్బయ్య పేరిట రూ.20 లక్షలు కళాశాల అభివృద్ధి పేరిట పంపించారు. ఏ స్వార్థం లేకుండా ప్రజలు సమాజ అభివృద్ధి కోసం చేపట్టిన ప్రభుత్వ జూనియర్ కళాశాల అత్యాధునిక భవనానికి తనవంతు సహకారంగా ఈ డబ్బులను షాద్‌నగర్ హయ్యర్ ఎడ్యుకేషన్ డెవలప్‌మెంట్ సొసైటీ పేరిట ఆర్టీజీఎస్ ద్వారా డబ్బులు ఖాతాకు పంపించినట్లు ప్రముఖ రియల్టర్ సూరి మీడియాకు తెలిపారు. ఇంత గొప్ప నిర్ణయం తీసుకోవడం సాహసమని, అది వీర్లపల్లి శంకర్‌కు సాధ్యమైందని కొనియాడారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేస్తున్న ఈ అద్భుతమైన పనులకు సమాజం హర్షిస్తుందని, చరిత్రలో ఆయన పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. ఒక మంచి పనికి అందరు సహకరించాలని భావితరాలకు ఇది నిదర్శనం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రియల్టర్ సూరి విరాళానికి ఎమ్మెల్యే శంకర్ ముగ్దులయ్యారు. ఇంత గొప్ప ఆర్థిక సాయం తమ ప్రాంతం కోసం సూర్య చేయడం గొప్ప విషయమని, ఇలాంటి దాతలు, సామాజికవేత్తలు సమాజానికి ఎంతో అవసరమని అభినందించారు.

## నవోదయ మంజూరు చేయించండి



**జిల్లెడు చౌదరిగూడ, డిసెంబర్ 8,(ప్రభాతవార్త):** మహబూబ్‌నగర్ జిల్లాకు నవోదయ కేంద్రాన్ని మంజూరు చేయించాలని ఎంపి డికె అరుణ కృషి చేయాలని జిల్లెడు చౌదరిగూడ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు అన్నారు. ఆదివారం జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలెకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మా రాయకుడు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఉమ్మడి కొందుర్గు మండలాని రూ. 150కోట్లతో ఇంటిగ్రెటడ్ పాఠశాల నిర్మాణానానికి కృషి చేశారని తెలిఏపారు. దీనితో పాటు మండల కేంద్రంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలని నిర్మాణానికి నిధులు కేటాయించినట్లు తెలిపారు. బిజెపి ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉందని జిల్లా ఎంపిగా డికె అరుణ నవోదయ పాఠశాల తీసుకురావడం వల్లన పేద విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని ఆయన పెర్కోన్నారు. ఇతరులపై అరోపనలు కాదు పనులు చేసి చూపించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకటనర్సింహారెడ్డి,అంజనేయులు, నర్సింహులు, సలీమ్, శశిదర్, అశోక్, శ్రీను, గోపాల్, శివమౌళి, బాల్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

## బిసిలను సంఘటితం చేస్తాం.. రాజ్యాన్ని స్థాపిస్తాం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

ఊరికి ఒకరూ కలిసి వస్తే రాష్ట్రంలో, దేశంలో రాజకీయ పార్టీలకు బీసీల పట్ల అనివార్యత సృష్టిస్తామని...ఇంటికొకరు కలిసి వస్తే రాజ్యాధికారాన్ని అట్టడుగు వర్గాల చేతిలో బహుతిగా అందిస్తామని బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్ పిలుపునిచ్చారు. బీసీ రాజ్యాధికార సమితి ఉమ్మడి మెదక్ జిల్లా కన్వీనర్ ముదిగొండ శ్రీనివాస్ నేతృత్వంలో జిల్లా కేంద్రంలోని మార్కండేయ స్వామి భవన్‌లో ఆదివారం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్టడుగు వర్గాలు బీసీలు రాజ్యాధికారం కోసం పోరాడక పోవడం వలన అగ్రవర్ణాల అజమాయిషి కొనసాగుతుందన్నార. అగ్రవర్ణాల ప్రజలు తమ వాటాను తాము అనుభవించకుంటూనే బీసీ, ఎస్సీ,ఎస్టీల వాటాను కూడా అనుభవిస్తామనడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నిం చారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు ఉపరించేలా తమిళనాడు తరహాలో రాష్ట్రంలో ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్ల అమలును రద్దు చేయాల న్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలను పోటీలోకి దింపి విజయం సాధించేలా కృషి చేస్తామన్నారు. ప్రస్తుత ప్రభుత్వాలు అగ్రవర్ణాల ప్రయోజనాల కోసం పని చేస్తున్నాయన్నారు. 75 యేండ్లు గడిచినా చట్టస భల్లో బీసీలు రిజర్వేషన్లకు నోచుకోవడం లేదన్నారు. బీసీలను సంఘటితం చేసి తెలంగాణలో బీసీల రాజ్యం స్థాపిస్తామన్నారు. బ్లూ ఇండియా పార్టీ అధ్యక్షులు బొంగు ప్రసాద్‌గౌడ్, బహుజన ముక్తి పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు దాసురామ్ నాయక్ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో బీసీ నాయకులు ప్రొ॥కృష్ణయాదవ్,ప్రొ॥నాగేశ్వరావు, వాల్మీకిబోయ నాయకులు రాములు, పద్మశాలి సంఘం నాయకులు గూడూరు శ్రీనివాస్, ముదిగొండ శ్రీనివాస్, గుండు రవితేజ, వెంకటేశం, బీసీ సంఘం నాయకులు పరుశరా ములు, నాగభూషణంన, బాలకృష్ణ, హైమావతి, కిషోర్, లక్ష్మీ, కొమరయ్య, రమేష్‌గౌడ్, కుమార్‌గౌడ్, సంతోష, రవీందర్, సాయి పాల్గొన్నారు.



టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌ను కలిసిన వస్పుల శ్రీకాంత్

## ప్రజాపాలన విజయాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళండి

**ఆమనగల్లు డిసెంబర్ 8, ప్రభాతవార్త:** రాష్ట్ర కాంగ్రెస్ సర్కారు ఏడాది ప్రజాపాలన విజయాలను క్షేత్రస్థాయిలో ప్రజలలోకి తీసుకుపోవాలని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ సూచించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి రేవంత్ సర్కారు చేస్తున్న కృషిని ప్రజలకు వివరించవలసిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని తెలిపారు. ఆమనగల్లు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైనందున వస్పుల శ్రీకాంత్ ఆదివారం హైదరాబాద్‌లో టీపీసీసీ అధ్యక్షుడు నివాసంలో మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈసందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ నూతనంగా ఎన్నికైన వస్పుల శ్రీకాంత్‌కు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. అనంతరం శాలువాతో సత్కరించారు. పార్టీ సిద్ధాంతాలకు లోబడి పనిచేయాలని, యువజన కాంగ్రెస్ బలోపేతానికి యువతను పెద్ద సంఖ్యలో పార్టీలోకి ఆహ్వానించాలని ఆయన సూచించారు.

## ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ సర్కారు విఫలం



ఆమనగల్లులో బైక్‌ర్యాలీని ప్రారంభిస్తున్న కండె హరిప్రసాద్

**ఆమనగల్లు, డిసెంబర్08, ప్రభాతవార్త:** ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలులో రేవంత్‌రెడ్డి సర్కారు పూర్తిగా విఫలం చెందిందని బీజేపీ రాష్ట్ర నాయకులు కండె హరిప్రసాద్ ఆరోపించారు. ఏడాది పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏమి సాధించిందో ప్రజలకు వివరించి సంబురాలు చేసుకోవాలని ఆయన ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ సర్కారు వైఫల్యాలను నిరసిస్తూ రాష్ట్రశాఖ పిలుపు మేరకు కల్వకుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఆదివారం చేపడుతున్న నిరసన కార్యక్రమానికి తరలివెళుతున్న బైక్ ర్యాలీని పట్టణంలోని బీజేపీ కార్యాలయం ఎదుట జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ స్కీం పథకాల పేరుతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిందని, ఏడాది కాలం పూర్తయినా పథకాలు అమలుకు నోచుకోవడంలేదని విమర్శించారు. కాంగ్రెస్ అసమర్థపాలనతో తెలంగాణ వెనుకబాటుకు గురవుతుందని ఆరోపించారు. ప్రభుత్వాల వైఫల్యాలను బీజేపీ ఎప్పటికప్పుడూ ఎండగడుతూనే ఉంటుందని హరిప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్య, పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్‌సింగ్ కౌన్సిలర్‌లు చెక్కాల లక్ష్మణ్, చెన్నకేశవులు, గోరటి నర్సింహ్మా, దుడ్డు కృష్ణయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రగతిని జీర్ణించుకోలేకనే విపక్షాల రాద్ధాంతం

### ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు

**ఆమనగల్లు, డిసెంబర్08, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనలో సాధించిన ప్రగతిని చూసి ఓర్వలేకనే విపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి యోగేశ్వర్‌రెడ్డి, టీయుఎఫ్ఐడీసీ చైర్మన్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా నర్సింహ్మారెడ్డిలు అన్నారు. రేవంత్ సర్కారు, కాంగ్రెస్ పార్టీని అప్రతిష్టపాలు చేసేందుకు బీఆర్ఎస్ పార్టీ నేతలు విష ప్రచారం చేస్తూ రాజకీయ లబ్ది కోసం కుట్రలు పన్నుతున్నాయని వారు ఆరోపించారు. ఆమనగల్లు పట్టణంలోని శ్రీలక్ష్మిగార్డేన్స్‌లో టీపీసీసీ సభ్యుడు ఆయిళ్ల శ్రీనివాస్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ్మా, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్‌రెడ్డి, సీనియర్ నాయకులు శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు జగన్‌లతో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నారాయణరెడ్డి, యోగేశ్వర్‌రెడ్డి, నర్సింహ్మారెడ్డిలు దేశంలోనే రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపేందుకు రేవంత్‌రెడ్డి సర్కారు నిరంతరం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రూ. 2లక్షల రుణమాఫీ చేపట్టి దేశ చరిత్రలో తెలంగాణ కాంగ్రెస్ నిలిచిందని కొనియాడారు. ఏడాది పాలనలో సాధించిన విజయాలను చూసి జీర్ణించుకోలేక పోతున్న బీఆర్ఎస్ పార్టీ నేతలు ప్రజలను తప్పుదోవపట్టించేందుకు ప్రభుత్వంపై విమర్శించడమే పనిగా పెట్టుకున్నట్లు కనిపిస్తుందని అన్నారు. ప్రజల ఆకాంక్షలకనుగుణంగా రేవంత్‌సర్కారు పాలన కొనసాగుతుందని, ఏడాది పాలనలో రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. పదేళ్ళు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ అప్పులు చేసింది తప్ప ప్రజలకు ఒరగబెట్టిందేమిలేదని విమర్శించారు. గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుకుంటూ రేవంత్‌రెడ్డి సర్కారు ప్రణాళికబద్దంగా సుస్థిరమైన పాలననందిస్తుందన్నారు. కేంద్రం నుండి నిధులు రాబట్టడంలో విఫలం చెందుతున్న బీజేపీ నాయకులు కాంగ్రెస్ సర్కారుపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం కేంద్ర ప్రభుత్వం ఏడాదికి 2కోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయో జవాబు చెప్పాలన్నారు. రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి సర్కారు ఉద్యోగ నియామకాలు పారదర్శకంగా చేపడుతుందని, పరిశ్రమలు రాబట్టి ఉపాధి అవకాశాలు పెంపొందిస్తుందన్నా రు. మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ కల్వకుర్తి నియోజకవర్గానికి చేసిందేమిలేదని, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేగా ఈప్రాంత అభివృద్ధికి కట్టుబడి నిరంతరం శ్రమిస్తునని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. చేసిన అభివృద్ధిపై చర్చకు రావాలని ఆయన జైపాల్‌యాదవ్‌కు సవాలు విసిరారు. సొంత గ్రామానికి రోడ్డు వేసుకోలేని వ్యక్తి జైపాల్‌యాదవని నారాయణరెడ్డి ఘాటుగా విమర్శించారు. కార్యక్రమంలో హన్మనాయక్, మిట్టపల్లి అంజయ్య, ఎంపి ఖలీల్, వస్పుల శ్రీశైలం, అలీమ్, అప్పం శ్రీను, కండె పాండురంగయ్య, నాజర్, రాజశేఖర్, అజీమ్, తల్లోజు రామకృష్ణ, పరమేశ్, ఎంగలి ప్రసాద్, దశరథం, ఫరీద్, కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కాలె మల్లయ్య, డిగ్రీ కృష్ణ, షాపొద్దిన్, చేగూరి వెంకటేశ్, పరమేశ్ తదితరులు ఉన్నారు.



## క్రీడలతోనే శరీర దారుఢ్యం

### మాజీ ఎంపీటీసీ దిద్దెల లక్ష్మ

**కేశంపేట నవంబర్ 7 ప్రభాకర్‌వార్త** కేశంపేట మండల పరిధిలోని నిర్దావెల్లి గ్రామంలో శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ వాలీబాల్ పోటీలను ప్రారంభించిన మాజీ ఎంపిటిసి దిద్దెల లక్ష్మమ్మ. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని క్రీడలు మానసికోల్లాసానికి ఎంతో దోహదపడతాయని లక్ష్మమ్మ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఇన్చార్జ్ సెక్యూరిటీ శివ శంకర్, దిద్దెల జంగయ్య, నాగరాజు, దిద్దెల ముత్యాలు, ఖజ పాషా, రామకృష్ణ,రాజేందర్, మోహిన్ ఖాన్, బడక తిరుపతయ్య, యూసుఫ్, హనుమంతు నాయక్, సిల్వేర్ చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## శివాజీని వరించిన ఆధ్యాత్మిక సేవ పురస్కారం



**కేశంపేట డిసెంబర్ 8 ప్రభాతవార్త** శివాజీ చేసిన పలు రకాల ఆధ్యాత్మిక సేవలను గుర్తించిన అద్వంత చైతన్య జాగృతి గీతావదన కళానిధి గీతాచార్య ఎండపల్లి మోహన్ రావు మరియు అద్వైత చైతన్య జాగృతి చైర్మన్ క్రూర దుర్గారావుల చేతుల మీదుగా హైదరాబాద్ హబ్సిగూడ లోని భగవద్గీత నిలయంలో ఆదివారం కేశంపేట మండల కేంద్రానికి చెందిన మల్తుంకర్ శివాజీని శాలువాతో సన్మానించి ఆధ్యాత్మిక సేవ పురస్కారం ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శివాజీ మాట్లాడుతూ అనునిత్యం ప్రజలు ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొనాలని తద్వారా జీవితంలో ప్రతి ఒక్కరికి మంచి జరుగుతుందని ఆ దైవ అనుగ్రహం ఉన్నప్పుడు మనం చేస్తున్న ప్రతి పని లో విజయం సాధిస్తామని ప్రతి ఒక్కరూ భగవద్గీత చదవాలని ఆయన అన్నారు.

## కాకునూరులో ఘనంగా మహా శివుడి పడిపూజ





**కేశంపేట డిసెంబర్ 8 ప్రభాతవార్త** కేశంపేట మండల పరిధిలోని కాకునూర్ గ్రామంలో కార్తీక మాసం పురస్కరించుకొని శివ మాలలు ధరించిన స్వాములు 41 రోజులు భక్తిశ్రద్ధలతో కటోర శివ దీక్ష నిర్వహించారు. ఆదివారంతో 41 రోజులు దీక్ష పూర్తి అయిన సందర్భంగా స్వాములు బ్యాండ్ మేళాలతో తప్పెట తాళాలతో సన్నాయి వాయిద్యాలతో తెల్లవారుజామునుండే భ్రమరాంబ మల్లికార్జున స్వామి చిత్రపటాలను పల్లకిలో ఉంచి పల్లకి సేవలో గ్రామ పురవీధుల గుండా మల్లికార్జున స్వామి నామస్కరణలతో ఊరేగిస్తూ భక్తి పరవశంతో మునిగితేలారు. అనంతరం ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో శివ స్వాముల ఆధ్వర్యంలో శివుడి పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. పూజా కార్యక్రమం అనంతరం గ్రామానికి చెందిన కోరే రాములు మంగమ్మ దంపతులు శివ స్వాములకు మరియు ఆ మహా శివుడి పడిపూజను తిలకించేందుకు వచ్చిన భక్తులకు అన్న వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు టేకుల ఆంజనేయులు ముదిరాజ్, కుంభం పాండురంగారెడ్డి, చెన్న శ్రీశైలం ముదిరాజ్, కోరే శ్రీకాంత్, కొంగళ్ళ నరేష్, కోరే రాములు, గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ లక్ష్మమ్మ, మాజీ ఉపసర్పంచ్ జట్టారి నాగిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ జంగారెడ్డి,భక్తులు రంగయ్య, బొజ్జ వెంకటేష్, కోరుడు నర్సింలు, కోటేశ్వర్, లక్ష్మణ్, భీష్మ చారి, శ్రీశైలం,రవీందర్, కోరే మల్లయ్య, మహిళలు పాల్గొన్నారు.

## జాతీయ పురస్కారానికి ఎంపిక



**తలకొండపల్లి,డిసెంబర్ 8 ప్రభాతవార్త** తలకొండపల్లి మండలంలోని బల్చులపల్లి గ్రామపంచాయతీ పరిధిలోగల కొరికిరాల తండా కు చెందిన మూడవ లోకేందర్ చవన్ ఎంపికయ్యారు. ఆదివారం నాడు ఆదరణ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రతి ఏటా నిర్వహించే తెలుగు తేజం జాతీయ పురస్కారం పదో వార్షికోత్సవం సందర్భంగా 2024 సంవత్సరానికి కొలికిరాల తండా కు చెందిన మూడవతు లోకేంద్ర చవాన్ ఎంపికయ్యారు. మారుమూల లంబాడి తండాలో నివసించే మూడవతి కిషన్ సాలీలకు చెందిన మొదటి కుమారుడు లోకేంద్ర చవాన్ గారు నాలుగు సంవత్సరాలుగా కవిత్వం రాస్తుంటాడు. తలకొండపల్లి మండలంలోని గట్టుపల్ పల్లి పదవ తరగతి పూర్తి , హైదరాబాదులో డిగ్రీ, పీజీ , బీఈడీ పూర్తి చేసి ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగం సంపాదించే వేటలో ఉన్నాడు. తను రాసిన జాతి తెలుగు అనే కవిత్వానికి జాతీయస్థాయిలో నిర్వహించిన పోటీలో ఎంపికయ్యారు. ఆంధ్రప్రదేశ్లోని ప్రకాశం జిల్లా మార్కాపురంలో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీలో లోకేందర్ పురస్కారం, శాలువా సన్మానంతో సత్కరించారు . సందర్భంగా మండలానికి చెందిన లంబాడి యువకుడు ఎంపిక కావడం పట్ల మండల ప్రజలు మాజీ ప్రజా ప్రతినిధులు ప్రజలు ఎంపిక కావడం పట్ల అతడు భవిష్యత్తులో మరిన్ని ఉన్నతం పురస్కారాలు అందుకొని మండలానికి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని పలువురు కొనియాడారు. ట్యాబ్లెట్ కింగ్ డాక్టర్ ఆలపాటి అడ్వైసింగ్ స్పెషలిస్ట్, పీవీ ఆంజనేయ కుమారి, చీఫ్ సూపరెండెంట్ సిటీ సివిల్ కోర్టు, అక్క సి నారాయణస్వామి ప్రిన్సిపల్ ఎం జె ఏ పి బి సి డబ్ల్యూ ఆర్ విద్యాలయం వేటపాలెం, ఎంఎన్ బృందా గారు రచయిత్రి కవయిత్రి సామాజిక సేవకురాలు, రంగిశెట్టి రమేష్ గారు కవి రచయిత డాక్టర్ యు వి రత్నం గారు జాతీయ చైర్మన్ తెలుగు కళా రత్నాలు సేవా సంస్థ వారు పాల్గొని మెమొంటో అందజేశారు . ట్యాబ్లెట్ కింగ్ డాక్టర్ ఆలపాటి అడ్వైసింగ్ స్పెషలిస్ట్, పీవీ ఆంజనేయ కుమారి, చీఫ్ సూపరెండెంట్ సిటీ సివిల్ కోర్టు, అక్క సి నారాయణస్వామి ప్రిన్సిపల్ ఎం జె ఏ పి బి సి డబ్ల్యూ ఆర్ విద్యాలయం వేటపాలెం, ఎంఎన్ బృందా గారు రచయిత్రి కవయిత్రి సామాజిక సేవకురాలు, రంగిశెట్టి రమేష్ గారు కవి రచయిత డాక్టర్ యు వి రత్నం గారు జాతీయ చైర్మన్ తెలుగు కళా రత్నాలు సేవా సంస్థ వారు పాల్గొని మెమొంటో అందజేశారు .

# మాటలతో మీ మనసు నొప్పించడం బాధాకరం

## షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్, డిసెంబరు 8 ప్రభాతవార్త :** నేను చెప్పిన మాటలను కత్తిరించి తప్పుగా చూపారు.. అయినప్పటికీ వారి మనసు నొప్పించినందుకు బాధపడుతున్నాను. నా వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నాను. షాద్‌నగర్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టంగా చెప్పిన మాటలు ఇవి. వివాదం ముగుస్తుందని భావించేలోపే రాజకీయంగా రంగు పులుముకున్న ఈ వివాదంలో మరోవైపు ఎదవ వేషాలు. వివాదాస్పద వ్యాఖ్యలు ఉపసంహరించుకున్న తరుణంలో, అయినప్పటికీ మరికొందరిలో కులగజ్జి తగ్గలేదు.. అహంకారం పోలేదు.. కండకావడం స్పష్టంగా కనిపించింది.. ఒక బడుగు బలహీన వర్గానికి చెందిన ఎమ్మెల్యేపై ఉన్న అక్కసు తన్నుకుంటూ బయటకు వచ్చింది. పచ్చి బూతులు తిడుతూ ఫోన్‌లో కొందరు.. కుక్కలతో పోలుస్తూ కొందరు, పిచ్చి రాతలు రాస్తూ పత్రికల్లో ఇంకొకరు.. ఆయనను తక్కువ చేసి ఎమ్మెల్యే గురించి ఆయన వ్యక్తిగత ఆహార్యం గురించి మాట్లాడుతూ సామాజిక మాధ్యమాల్లో మరికొందరు ఇలా ఎవరు పడితే వారు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌పై రెచ్చిపోతున్నారు. వెలమ కులస్థులపై ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యల మీద రేగుతున్న దుమారమిది. దీనిపై ఆయన అభిమానులు, కాంగ్రెస్ నాయకులు పెద్దఎత్తున మండిపడుతున్నారు. ఎమ్మెల్యే వ్యాఖ్యలను తప్పుడుతున్న అవతలి వ్యక్తులు సంస్కారవంతులేనా..? అని ప్రశ్నిస్తున్నారు. వారిలో ఎంత కులహంకారం లేకపోతే ఎమ్మెల్యేపై గౌరవం లేకుండా ఇలా ఎలా మాట్లాడతారని ప్రశ్నిస్తున్నారు. ఎమ్మెల్యే మాట్లాడింది తప్పే అని సమాజం నిందిస్తే వెంటనే దానికి క్షమాపణలు కోరారు. అంతేకాదు ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకున్నారు. మరి ఇదే సంస్కారం అవతలి వాళ్లకు కూడా ఉండాలి కదా..? వారికి సంబంధించిన పత్రికల్లో ఏం రాశారు సమాజానికి తెలియదనుకుంటున్నారు. ఎమ్మెల్యే ఫోటోల పక్కన ఎలాంటి బొమ్మలు పెట్టి ఒక బడుగు బలహీన వర్గానికి చెందిన ఎమ్మెల్యేపై ఇంత విషపూరితంగా మాట్లాడడం ఏం సంస్కారమో వాళ్లకే తెలియాలి. బడుగు బలహీన వర్గానికి చెందిన ఎమ్మెల్యేను ఇలా ఇష్టారాజ్యంగా దుర్భాలాడడం వెనక అర్థమేమిటి..? అని ప్రశ్నిస్తున్నారు. అదే ఒక అగ్రకుల సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యే ఇలాంటి మాటలు మాట్లాడితే స్పందించే దమ్ము, ధైర్యం ఉందా అని, ఇప్పుడు సాక్షాత్తూ ప్రజా సంఘాలే ప్రశ్నిస్తున్నాయి. తన లక్ష్యం ఆ కులస్థులు కాదని, కల్వకుంట్ల కుటుంబాన్ని మాత్రమే తాను ఏకరువు పెట్టానని ఎమ్మెల్యే స్పష్టంగా మీడియా ముందు చెప్పినప్పటికీ ఆయనను లక్ష్యం చేసి మాట్లాడడం వెనక ఖచ్చితంగా రాజకీయ కుట్ర ఉందని అభిప్రాయపడుతున్నారు.



షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**ఏం జరుగుతుంది ఇక్కడ..**

ఎమ్మెల్యే వ్యాఖ్యలను వక్రీకరిస్తూ ఓ యూట్యూబ్ ఛానల్ దుమారాన్ని లేపింది. ఆ వీడియో వైరల్ కావడంతో ఒక్కసారిగా ఆ కులస్థులు లేచి కూర్చున్నారు. దీని వెనక ఇతర పార్టీల కుట్రలు కూడా ఉన్నాయనేది ఎమ్మెల్యే వర్గం వాదన. మొత్తానికి ఈ విషయాన్ని చిచ్చురేపడంలో కొన్ని అంతర్గతంగా రాజకీయ శక్తులు సఫలీకృతమయ్యాయి.



ఘట్‌కేసర్‌లో కెఎల్, ఎస్ఎం చెక్కులను పంపిణీ చేస్తున్న ప్రభుత్వవిప్ మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే మల్లారెడ్డి



నిరాహారదీక్షలో వినతిపత్ర ం స్వీకరిస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

## ప్రజాసంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

**ఘట్‌కేసర్, డిసెంబర్ 8, ప్రభాతవార్త:** ప్రజల సంక్షేమ ం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని ప్రభుత్వ విప్ డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్‌లోని నారాయణగార్డెన్స్‌లో ఆదివారం మేడ్చల్ జిల్లా కీసర డివిజన్ పరిధిలోని కళ్యాణలక్ష్మి, షాదీముభారక్ లబ్దిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఘట్‌కేసర్ మండల పరిధిలోని ఘట్‌కేసర్, పోచారం మున్సిపాలిటీలు, మేడిపల్లి మండల పరిధిలోని బోడుప్పల్, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్లు, కీసర మండల పరిధిలోని దమ్మాయిగూడ, నాగారం మున్సిపాలిటీలకు చెందిన లబ్దిదారులకు ప్రభుత్వ విప్ పట్నం మహేందర్‌రెడ్డి, మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి, ఆయా స్థానిక పట్టణ సంస్థల ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా కళా ్యణలక్ష్మి, షాదీముభారక్ లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. పోచారం మున్సిపాలిటీకి చెందిన 29 మందికి, ఘట్‌కేసర్ మున్సిపాలిటీకి 50, ఘట్‌కేసర్ మండలానికి 65 చొప్పున చెక్కులను అందజేశారు. కీసర, ఘట్‌కేసర్, మేడిపల్లి రెవెన్యూ మండలాల నుంచి పెద్ద సంఖ్యలో లబ్దిదారులు రావడంతో ఫంక్షన్‌హాలు కిక్కిరిసిపోయింది. పేద ప్రజల కోసం ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని సద్వినియోగం చేసుకోవాలని మహేందర్‌రెడ్డి సూచించారు. ఈకార్యక్రమంలో కీసర ఆర్‌డిఓ సైదులు, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి,టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్, బోడుప్పల్, పీర్జాదిగూడ మేయర్లు తోటకూర అజయ్‌యాదవ్, అమర్‌సింగ్, ఉపమేయర్ కుర్ర శివకుమార్‌గౌడ్, మున్సిపల్ చైర్‌పర ్సన్లు ముల్లి పావని జంగయ్యయాదవ్, బోయపల్లి కొండల్‌రెడ్డి, కౌకుంట్ల చంద్రారెడ్డి, ప్రణితశ్రీకాంత్‌గౌడ్, వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, తహాశీల్దార్ డిఎస్.రజిని, నయబ్ తహాశీల్దార్ రాజేందర్, సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి, మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, మున్సిపల్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్, మ ండల అధ్యక్షులు కర్రె రాజేశ్, ప్రధానకార్యదర్శి బర్ల రాధాకృష్ణ, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, సిబ్బంది, లబ్దిదారులు పాల్గొన్నారు.

## మహబూబ్‌నగర్ బస్సును పునరుద్ధరించండి

**కొందుర్గు, డిసెంబర్ 8, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి బస్సు సౌకర్యం లేనందున పలు ఇబ్బందులను ఎదురుకొంటున్నామని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొందుర్గ మండలము మహబూబ్నగర్ జిల్లాలో ఉన్నపుడు షాద్నగర్ డిపోకు చెందిన బస్సులను ప్రతి రోజు 4 ట్రిప్పులు నడిపేవారాణి ఉద్యోగులకు, విద్యార్థుల కు, వ్యాపారాస్తుకు ఎంతో సౌకర్యంగా ఉండేదాన్ని మండల ప్రజలు తెలిపారు. ప్రజల సౌకర్యం మే తమధ్యేమని ప్రచారం చేసే రోడ్డు రవాణా సంస్థ , ఆచరణ లో అమలు చెయ్యటం లేదని పలువురు ప్రయాణికులు ఆరోపిస్తున్నారు.ఇప్పటి కైనా ఆర్టీసీ ఉన్నంతధికారులు సపండించి మహబూబ్నగర్. కొందుర్గ బస్సును పున్నరుద్ధరించాలని మండల ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు

## మెదక్‌లో ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ఉన్నాలేనట్లే!

**రామాయంపేట, డిసెంబర్ 8, ప్రభాతవార్త ః**

ప్రజల ఆరోగ్యంపై చెలగాటం ఆడే హోటల్‌లపైన, రెస్టారెంట్‌ల పైన కఠిన చర్యలు తీసుకుంటామని ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం హెచ్చరిస్తున్నా... మరోవైపు మాత్రం ఆచరణలో అమలు కావడం లేదు. రామాయంపేట మండల కేంద్రంలో ఉననన రెస్టారెంట్లు, హోటల్‌లు, దాబాలలో యజమా నులు పరిశుభ్రత పాటించడం లేదని, కేవలం వ్యాపారమే ధ్యేయంగా భావిస్తూ అమ్మకాలు సాగిస్తున్నారని, అలాంటి వారిపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఇక్కడి ప్రజలు కోరుతున్నారు. అసలు వీటిపై ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌లు శ్రద్ధ వహించడం లేదని, వారికి నెల నెల మామూళ్ల కారణంగా ఈ పరిస్థితి నెలకొందని పలువురు భావిస్తున్నారు. అసలు ఫుడ్ ఇన్‌స్పెక్టర్ జాడేది....? మెదక్ జిల్లాలో ఫుడ్ ఇన్‌స్పెక్టర్ విధులు నిర్వహిస్తున్నారా...? లేదా....? అన్న సందేహం ప్రజల్లో వాటిల్లుతుంది. ప్రజల అవస రాలను గుర్తించిన హోటల్ల యాజమానులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. దీనికి ప్రధాన ఉదాహరణ స్థానిక బైపాస్ రోడ్డుపై ఉన్న ఆధ్యా హోటల్లో బిర్యానీలో వచ్చిన బొద్దింక నిదర్శనమని తెలిపారు. కొన్ని హోటల్లలో కనీస సౌకర్యాలు కూడా లేవన్నారు. నిబంధనలు అమలు చేయని హోటల్లపై చర్యలు తప్పవని ప్రభుత్వం ప్రకటిస్తుందని, ఆ ప్రకటనలు కేవలం పత్రికలకే పరిమితం అవుతాన్నాయని వారు తెలిపారు.

రామాయంపేట పట్టణంలో తినుబం డారాలు, మెస్సులు, రెస్టారెంట్లు విచ్చలవిడిగా టిఫిన్ సెంటర్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు వెలిశాయి. అయితే వీరు కేవలం అమ్మకం పైనే శ్రద్ధ చూపె డుతూ, కస్టమర్‌ల ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను మర్చిపోతున్నారు. దీనికి ప్రధాన కారణం వీటిపై అధికారుల నియంత్రణ కరువైం దని చెప్పవచ్చు. ఏదో నామ్‌కే వాస్తేగా ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌లు హోటల్‌లను తనిఖీ చేస్తూ, వారికి రావాలసిన మామూళ్లను తీసుకొని వెళ్లి పోతున్నా రన్న విమర్శలు తీవ్రంగా వినపడుతున్నా యి. కేవలం హోటల్లో అపరిశుభ్రత గురించి పత్రికల్లో కథనాలు వచ్చినప్పుడు మాత్రమే అధికారులు స్పం దిస్తున్నారని, ఆతర్వాత పత్తా లేకుండా పోతు న్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రతి సంవత్స రం సంబంధిత అధికారులకు హోటళ్ల యజమానులు మామూలు ముట్ట చెప్తారు అన్న విమర్శలు ఉన్నాయి.

ఇక్కడ ఉన్న కొన్ని హోటళ్లలో ప్లాస్టిక్ ప్లేట్లను వాడుతున్నారని, అవే మళ్లీ తుడిచి కొత్త వారికి ఇస్తున్నారని విమర్శలున్నాయి. ఆప్లేటులు శుభ్రంగా కూడా ఉండడం లేదని ప్రజలు తెలిపారు. ఇప్పటికైనా ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌లు ప్రజల ఆరోగ్యంపై దృష్టి సారిస్తూ...నిబంధనలు పాటిం చని హోటల్లు రెస్టారెంట్లపై కఠిన చర్యలు తీసుకో వాలని రామాయంపేట ప్రజలు కోరుతున్నారు.

## నిరాహారదీక్షకు ఎమ్మెల్యే సంఘీభావం

**ఘట్‌కేసర్, డిసెంబర్ 8, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో రైల్వేవంతెన పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన రిలేనిరాహారదీక్షలు ఆదివారంతో 8వ రోజుకు చేరుకున్నాయి. జేఏసీ ఆధ్వర్యంలో నిత్యం పలువురు నాయకులు వచ్చి దీక్షలో కూర్చుని నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి వచ్చి దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. మంగు రాధిక, విష్ణుప్రియ, సుభాషిణి, రమాదేవి, మాధవి, మమతశర్మ, ఆశలు దీక్షలో కూర్చున్నారు. తాను మంత్రిగా ఉన్నప్పుడు వంతెన పూర్తి చేయించేందుకు శాయశక్తులా కృషి చేశామని మల్లారెడ్డి తెలిపారు. నిధుల సమస్య ఉంటే సీఎం కేసీఆర్‌తో చర్చించి నిధులు కూడా మంజూరు చేయించామని కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే అతన్ని రద్దు చేసి సత్తిరెడ్డికి కాంట్రాక్ట్ ఇచ్చామని ఆయన తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న గేటు సమస్య పరిష్కారానికి అన్ని వర్గాల నుంచి మద్దతు లభిస్తుందన్నారు. వంతెన పనులు పూర్తి చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎమ్మెల్యే మల్లారెడ్డికి జేఏసీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. నారాయణగార్డెన్‌లో చెక్కుల పంపణీకి విచ్చేసి ప్రభుత్వ విప్ మహేందర్‌రెడ్డికి జేఏసీ నాయకులు ఆర్‌ఓబీ పూర్తి చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి, మాజీ ఎంపిపి బండారి శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ బిజెపి అధ్యక్షులు విప్పర్ల హనుమాన్, సొసైటీ మాజీ చైర్మన్ సార శ్రీనివాస్‌గౌడ్, నాయకులు బచ్చు ప్రమోద్‌గుప్త, అల్లు కమలాకర్, సాలే ్వరు కిరణ్, నగేశ్‌గుప్త, రొద్ద యాదగిరి, పల్లె విజయ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. దీక్ష విరమించిన అనంతరం నాయకులు ర్యాలీగా వెళ్లి అంబేద్కర్‌కు పూలదండ వేశారు.

## మహిళా అధ్యక్షురాలి సంతకం ఫోర్జరీ సమాఖ్య కార్యదర్శి : ఆర్పి సుమలత

**హుస్నాబాద్‌రూరల్ ,డిసెంబరు 8 ,ప్రభాతవార్త**

మహిళా సంఘం అధ్యక్షురాలి సంతకం ఫోర్జరీ చేసింది ఆ సమాఖ్య కార్యదర్శి గడిపె తిరుమల అని ఆర్పి సుమలత స్పష్టం చేశారు. ఆదివారం రోజున ప్రభాతవార్తలో అధ్యక్షురాలి సంతకం ఫోర్జరీ అనే శీర్షికతో ప్రచురితమైన వార్తకు ఆమె స్పందించారు.ఈ నేపథ్యంలో సుమలత మాట్లాడుతూ సంఘం సభ్యురాలైన గడిపె తిరుమల వ్యక్తిగత అవసరం కోసం రుణం తీసుకునేందుకు తన వద్దకు వచ్చిందని తనకు డబ్బులు అర్జెంట్‌గా కావాలని తెలపడంతో ఆరోజు సమఖ్య అధ్యక్షురాలు అందుబాటులో లేకపోవడంతో కార్యదరి ్శ తానే అధ్యక్షురాలి సంతకం చేపిస్తానని తీసుకుని వెల్లిందని అయితే తాను ఫోర్జరీ చేస్తుందని అసలు అనుకోలేదన్నారు.అధ్యక్షురాలి సంతకం ఫోర్జరీ చేసిన విషయాన్ని అధ్యక్షురాలికి సమాఖ్య కార్యదర్శి తిరుమలనే వెల్లి చెప్పిందని..ఈ విషయం లో బ్యాంకులో అధ్యక్షురాలు ఫిర్యాదు చేయగా ఫోర్జరీ చేసి డ్రా చేసిన తిరుమల నుండి చెక్కుద్వార విడిపించిన రూ 50వేలు తిరిగి సమాఖ్య అకౌంట్‌లోనే తిరిగి జమచేయడం జరిగిందన్నారు.నమ్మి చెక్కు ఇచ్చిన పాపానికి మూడు నెలలు సస్పెండ్ కావడం బాదగా ఉందని తన ఆవేదన వ్యక్తం చేశారు.

## రైతులను ఆదుకోని కాంగ్రెస్ సర్కార్

### అల్లాదుర్గంలో రైతు సంఘాల నిరసన

**అల్లాదుర్గం, డిసెంబరు 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది అయినా ఇంత వరకు రైతులకు రైతు బంధు, 2 లక్షల పంట రుణాల మాఫీ కాలేదని, ఇది కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం కాదా అని రైతు సంఘాల నాయకులు ప్రశ్నించారు. ఆదివారం మండల కేంద్రమైన అల్లాదుర్గంలో రైతు సంఘాల నాయకులు రైతులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ పంటలు వేసుకునే సమయం ఆసన్నమవుతున్నా ఫర్టిలైజర్, ఇతన పనుల కొరకు నగదు లేక ప్రభుత్వం రైతు బంధు అందించకపోవడంతో ప్రయివేటుగా వడ్డీలకు అప్పులు చేసుకోవాల్సిన దుస్థితి దాపురించిందని ఆందోళన వ్యక్తం చేశారు. వడ్లకు 500 బోనస్ అని చెప్పి ఇప్పుడు సన్నాలకే బనస్ అనడం రైతులకు మోసం చేయడం కాదా అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వెంటనే రైతు బంధును విడుదల చేయడంతో పాటు ఎలాంటి షరతులు విదించకుండా రైతుల 2 లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేయాలని మండల రైతు సంఘం అధ్యక్షులు బగిలి రమేష్, ప్రధాన కార్యదర్శి బేతయ్య, ఉపాధ్యక్షులు వాలిపాషా, వట్‌పల్లి మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ సంపత్‌కుమార్, రైతు సంఘం నాయకులు, రైతులు నక్క బేతయ్య, తుల్జారాం, మంగలి నారాయణ, కళాయి వెంకటేశం, చాకలి బేతయ్య, మంగలి నారాయణ, కురుమ శంకరయ్య, చాకలి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి తరలిస్తూ పోలీసుకు చిక్కిన ఇద్దరు

### -3 కిలోల ఎండు గంజాయి స్వాధీనం

**కంగ్టి, డిసెంబరు 8, ప్రభాతవార్త:** అక్రమంగా గంజాయిని తరలిస్తూ ఇద్దరు ఆదివారం పోలీసులకు చిక్కారు. ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఎన్ఫోర్స్‌మెంట్ మెదక్ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ జి శ్రీనివాస్‌రెడ్డి కథనం ప్రకారం ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. ఆదివారం నమ్మదగిన సమాచారం మేరకు ఇండియన్ ఆయిల్ స్టోర్ దగ్గర దెగులువాడి నుంచి కంగ్టి మధ్యలో అక్రమంగా ద్విచక్ర వాహనం (ఏపి 29 ఎవి 3850) వాహనంపై బీదర్ జిల్లా చింతకి మండలం నాగన్‌పల్లికి చెందిన అరుణ్, చింతకి గ్రామానికి చెందిన మారెప్పలు 3 కిలోల ఎండుగంజాయిని తరలిస్తున్న క్రమంలో పట్టుకుని గంజాయిని, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకుని ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. గంజాయిని పట్టుకున్న వారిలో సిఐ పి వీణారెడ్డి, ఎస్ఐ బి యాదయ్య, కానిస్టేబుల్‌లు అనిల్‌కుమార్, సతీష్ మోహన్, వి వినయ్‌కుమార్‌లు ఉన్నారు.



## శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్ విడుదల

**తలకొండపల్లి,డిసెంబర్ 8 ప్రభాతవార్త** ఈరోజు రాంపూర్ గ్రామంలో శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈనెల 12 నుండి 17 వరకు జరిగే బ్రహ్మోత్సవాల కార్యచరణ వాల్ పోస్టర్ రిలీజ్ చేసిన ఆలయ కమిటీ చైర్మన్ జిల్లెల్ల పవన్ కుమార్ రెడ్డి గారు వైస్ చైర్మన్ కాకి అమృత గారు మరియు ఆలయ కమిటీ డైరెక్టర్లు సామి గౌడ్ గారు జంగయ్య గారు ఆలయ ప్రధాన పూజారి నరసింహ చారి గారు మరియు గ్రామ మాజీ సర్పంచ్ శ్యామ్ సుందర్ రెడ్డి గారు గ్రామ పెద్దలు కృష్ణా రెడ్డి గారు శ్రావణ్ కుమార్ రెడ్డి గారు మాధవాచారి మల్లేష్ వెంకటేష్ శివ షర్ఫుద్దీన్ విష్ణు మరియు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బికెఎంయు రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు విజయవంతం





**శంషాబాద్,డిసెంబరు 8 ప్రభాతవార్త** ఈ నెల 27న కలెక్టరేట్ ధర్నాలను జయప్రదం చేయండి బి కే యం యు జాతీయ కార్యదర్శి వి ఎస్ నిర్మల్ పాలక ప్రభుత్వ విధానాల వల్ల వ్యవసాయ కార్మికులు సంక్షోభంలోకి నెట్టబడ్డారు అని బి కే యం యు జాతీయ కార్యదర్శి వి ఎస్ నిర్మల్ అన్నారు. ఈ సందర్భంగా ఒకొ హోటల్ శంషాబాద్ జరిగిన రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పాలక ప్రభుత్వ విధానాల వ ల్లవ్యవసాయ కార్మికులు సంక్షోభంలోకి నెట్టబడ్డారని ఆయన అన్నారు దానికి కారణం దేశవ్యాప్తంగా వ్యవసాయ కార్మికుల మధ్యలో కులమతాల భేదాలవిభజన తీసుకువచ్చి వ్యవసాయ కార్మికులను ఐక్యం కాకుండా చేస్తున్నారని విమర్శించారు బిజెపి ప్రభుత్వం మూడుసార్లు అధికారంలోకి వచ్చిన ఈ మూడు సార్లుఅధికార దాహంతో దళితులు మైనార్టీలు గిరిజనులపై దాడులు కొనసాగుతూనే ఉన్నాయి హత్యలు అత్యాచారాలు కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు ఇలాంటి పరిస్థితుల్లో అన్ని వర్గాలను ప్రజలను ఏకం చేసి పోరాటాలు నిర్వహిస్తున్నది దేశవ్యాప్తంగా ఒక బికెఎంయూనని ఆయన తెలిపారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశాలు తిరిగే దాని మీద పెట్టే దృష్టి భారతదేశంలో అట్టడుగురుగాల అభివృద్ధి కోసం పెట్టి ఉంటే బాగుండేదని అభిప్రాయపడ్డారు కానీ ఆ దృష్టి నరేంద్ర మోడీకి లేదని ఆదాని అంబానీ శతకోటేశ్వరులకు ఎర్ర తివాచిపరిచి పేదలను దోచుకొని దాచుకోండిఅని చెబుతున్న పరిస్థితి ఉందని అన్నారు పేదలకు కావాల్సింది ఉచిత పథకాలు కావని శాశ్వత పథకాలైన ఇల్లు భూమి ఉద్యోగమని దానికోసం ప్రభుత్వాలు ప్రయత్నం చేయకపోవడం దౌర్భాగ్య పరిస్థితి అని ఆవేదన వ్యక్తం చేశారు భారతదేశ జనాభా 140 కోట్లు దాటిందని అందులో 100 కోట్లకు పైగా పేదలే ఉన్నారని వారి కోసం వారి సంక్షేమం కోసం ప్రభుత్వాలు పాటుపడల్సింది పోయి పేదలనే దోచుకుంటే వారు ఇక ఎవరికి మొర పెట్టుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు ఎన్నో పోరాటాలు చేస్తే 2005లో జాతీయ గ్రామీణ ఉపాధి పథకం వచ్చిందని ఆ పథకం అమలు పరచడంలో బిజెపి ప్రభుత్వం బడ్జెట్ తగ్గించడంతోపాటు పథకంలో ఉన్న ఉద్యోగులను కూడా తొలగించి పథకాన్ని తీర తీసుకువస్తుందనిఅందుకే బికెఎంయు ఆధ్వర్యంలో దేశ వాప్తంగా పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈ రెండు రోజుల కౌన్సిల్ సమావేశాలలోవ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సుదీర్ఘంగా చర్చించడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయడంలో విఫలమైందని రోజురోజుకు కెసిఆర్ ప్రభుత్వం లాగానే ఈ రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా కొత్త కొత్త విధానాలను ఎజెండాలో లేని పథకాలను అమలుపరచడానికి ఉత్సాహపడుతుందని ఆరోపించారు మొదట 6 గ్యారెంటీలను అమలుపరిచి తర్వాత మిగతా పథకాల జోలికి పోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని కౌన్సిల్ తీర్మానించింది అని ఆయన తెలిపారు ఈనెల 27న కలెక్టర్ కార్యాలయం ముందు ప్రభుత్వ పథకాలు అమలు కోసం పోరాటాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు రాష్ట్ర అధ్యక్షుడు కలకొండ కాంతయ్య అధ్యక్షతన జరిగిన ఈ కౌన్సిల్ సమావేశాలలో సీనియర్ నాయకులు మోతెలింగారెడ్డి రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ సృజన్ కుమార్ యేసయ్య బాబు బుద్దుల జంగయ్యఈ కార్యక్రమంలో సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి పుస్తకాల నర్సింగరావు ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఒరుగంటి యాదయ్య బి కే యం యుజిల్లా అధ్యక్షుడు అంజయ్యసిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యాదగిరి శంషాబాద్ మండల సిపిఐ కార్యదర్శి నర్రగిరి నాయకులు ఎం రాములు ఎం కృష్ణ టీ శంకర్ మహాలక్ష్మి వినోద వివిధ జిల్లాల నుంచి కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఏడుపాయల అతిథి గృహంలో పోలీసుల దాడి

**కొల్చారం, డిసెంబర్ 8 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి గ్రామ శివారు ఏడుపాయల టీ జంక్షన్ సమీపంలోని శ్రీ వనదుర్గ రెస్ట్ హోమ్‌లో హైటెక్ తరహాలో కొనసాగుతున్న పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి 11 మంది జూదరులను అరెస్టు చేయడంతో పాటు భారీ మొత్తంలో నగదును స్వాధీనం చేసుకున్న సంఘటన ఆదివారం వెలుగులోకి వచ్చింది. ఘటనకు సంబంధించిన వివరాలను కొల్చారం పోలీస్ స్టేషన్ ఆవరణలో మెదక్ డీఎస్పీ ప్రసన్నకుమార్, మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్‌రెడ్డి, కొల్చారం ఎస్ఐ మహమ్మద్ గౌస్ మియాలు ఆదివారం విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు.. ఏడుపాయలకు వెళ్లే దారిలోని పోతంశెట్టిపల్లి గ్రామ శివారు టేకులగడ్డ వద్ద గల శ్రీ వనదుర్గ రెస్ట్ హోమ్‌లో జూదం కొనసాగుతుందన్న విశ్వసనీయ సమాచారం జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డికి శనివారం సాయంత్రం సమాచారం అందిందన్నారు. ఎస్పీ ఆదేశాలతో మెదక్‌కు చెందిన ప్రత్యేక పోలీసు బృందం, కొల్చారం ఎస్ఐ మహమ్మద్ గౌస్ ఆధ్వర్యంలో అర్ధరాత్రి 1:30 గంటల ప్రాంతంలో దాడి చేసినట్లు తెలిపారు. గెస్ట్ హౌస్‌లో పేకాట ఆడుతున్న 11 మందిని అదుపులోకి తీసుకోవడంతో పాటు వారి వద్ద నుండి నగదు రూ.49,190, 10 మొబైల్ ఫోన్‌లు, క్యాష్ కౌంటింగ్ మిషన్, పేకాట నిర్వహణకు ఉపయోగించే క్యాసినో కాయిన్స్, రూ.12.50 లక్షల విలువ గల కాయిన్స్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పేకాట నిర్వహిస్తున్న ముగ్గురు పరారీలో ఉన్నట్లు తెలిపారు. పట్టుపడ్డ వారిలో హైదరాబాదుకు చెందిన నూకవరక హరిబాబు, మన్నె శ్రీనివాసరావు, మంతెన వాసు, కావాలి శివకుమార్, మంచిర్యాలకు జిల్లాకు చెందిన తాళ్లపల్లి మల్లయ్య, కొల్లిపాక సంతోష్, సిద్దిపేట జిల్లాకు చెందిన మాచారెడ్డి నారాయణ, మెదక్ జిల్లాకు చెందిన పొదిలి ఆంజనేయులు, పెద్దపల్లి జిల్లాకు చెందిన గుర్రాల అశోక్, సంగారెడ్డి జిల్లాకు చెందిన రొయ్యపల్లి గోపాల్‌లు ఉన్నారు. వీరిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. నిర్వాహకుల్లో ముగ్గురైన ప్రధాన నిర్వాహకుడు వెంకట్ రెడ్డి, సంతోష్ సింగ్, శ్రీ వనదుర్గ రెస్ట్ హోం యజమాని సాయాగౌడ్ పారాలలో ఉన్నట్లు త్వరలోనే వారిని అదుపులోకి తీసుకుంటామని తెలిపారు.